

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 212 శనివారం 18 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల : 05




మహిళా రిజర్వేషన్ల మాటున


# డీలిమిటేషన్

- మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర
- కేంద్రంపై రాహుల్ ధ్వజం
- అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే మోదీ వ్యూహం : రాహుల్
- ఇంద్రజాలికుడు అడ్డంగా దొరికిపోయారు
- బీజేపీ తమకు లాభం చేకూర్చేలా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది

## బలమైన వ్యూహంతో

# కమలం

- ప్రజా క్షేత్రంలో బలంగా లేకపోయినప్పటికీ అన్ని బలమైన ప్రాంతీయ పార్టీలతో కమలం పార్టీకి అవగాహన
- ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ బీజేపీ అధికారంలోకి వచ్చినట్లే.
- ఎందుకంటే టీడీపీతో నేరుగా అలయన్స్‌లో ఉంటే పార్లమెంటు స్థానాలు, శాసనసభ స్థానాల్లో తమ పార్టీకి ప్రాతినిధ్యం ఉంటుంది
- అందుకే టీడీపీ, జనసేనతో అలయన్స్ ను బీజేపీ గత ఎన్నికలకు ముందు కుదుర్చుకుంది



**విజయవాడ**

బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో బలంగా ఉంది. ప్రజా క్షేత్రంలో బలంగా లేకపోయినప్పటికీ అన్ని బలమైన ప్రాంతీయ పార్టీలతో కమలం పార్టీకి అవగాహన ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ బీజేపీ అధికారంలోకి వచ్చినట్లే. ఎందుకంటే టీడీపీతో నేరుగా అలయన్స్ లో ఉంటే పార్లమెంటు స్థానాలు, శాసనసభ స్థానాల్లో తమ పార్టీకి ప్రాతినిధ్యం ఉంటుంది. అందుకే టీడీపీ, జనసే నతో అలయన్స్ ను బీజేపీ గత ఎన్నికలకు ముందు కుదుర్చుకుంది. అదే తెలంగాణలో బీజేపీ బలంగా ఉండటంతో పాటు సెంటిమెంట్ కారణంతో ఆ కూటమి తెలంగాణలో ఏర్పాటు కాలేదు. మాజీ పార్లమెంటు సభ్యుడు ఉండవల్లి అరుణ్ కుమార్ చెప్పినట్లుగా ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కానీ, వైసీపీ కాని అధికారంలో - మిగతా3లో



పేద పిల్లలకు అండగా

# ‘బ్రెడ్’ సంస్థ

- విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ
- పాఠశాల విద్యార్థులే లైబ్రేరియన్లు
- ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ‘బ్రెడ్’ సంస్థ
- పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడమే లక్ష్యంగా అడుగులు



## షేక్ హసీనాను బంగ్లాకు అప్పగించే అంశాన్ని సమీక్షిస్తున్నాం

- కొత్త ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా కలిసి పనిచేయడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతానికి భారత్ ప్రయత్నిస్తోందని వెల్లడి
- ఇజ్రాయెల్- లెబనాన్ కాల్పుల విరమణకు భారత్ అధికారిక మద్దతు
- “ప్రస్తుతం కొనసాగుతున్న న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల్లో భాగంగా బంగ్లాదేశ్ అభ్యర్థనను పరిశీలిస్తున్నాం

## అన్ని నౌకలకు అనుమతి



- గుడ్‌న్యూస్.. హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచిన ఇరాన్..
- ఇకపై అందరికీ అందుబాటులో హోర్ముజ్ జలసంధి
- ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం
- పది రోజులపాటు కాల్పుల విరమణ కొనసాగనుంది.

## నాలుగు రోజులు భీమవరంలో “హాట్ ఎయిర్ బెలూన్” ఫెస్టివల్

- భీమవరం డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో హాట్ ఎయిర్ బెలూన్ రైడ్
- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నాగరాణి
- ఈ బెలూన్‌లో 200 అడుగుల ఎత్తు వరకు ప్రయాణం




**అమరావతి**

రైడ్ రియోర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీకి చెందిన అడ్వాన్ టిక్స్ సంస్థ సమన్వయంతో భీమవరం డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో హాట్ ఎయిర్ బెలూన్ రైడ్‌ను ప్రారంభించారు. శుక్రవారం ఉదయం జరి గిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి పాల్గొని బెలూన్ రైడ్‌ను ప్రారంభించారు. అభివృద్ధి చెందిన దేశాలు, ప్రముఖ నగరాల్లో మాత్రమే కనిపించే హాట్ ఎయిర్ బెలూన్ రైడ్స్ ఇప్పుడు భీమవరంలో అందుబాటులోకి రావడం ఎంతో - మిగతా3లో



## డీలిమిటేషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

- మోదీ సర్కార్‌కు విపక్షాలు డిమాండ్
- నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై భగ్గుమన్న ప్రతిపక్ష పార్టీలు
- ఆ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న విపక్షాలు
- మోదీ సర్కార్‌పై కాంగ్రెస్, ఆర్‌జేడీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ ఫైర్

## దేశ భవిష్యత్తును నిర్ణయించే ‘జనగణన’లో ప్రజలంతా పాల్గొనాలి

- డిజిటల్ జనగణన ఆధునిక భారత్ వైపు వేస్తున్న చారిత్రక అడుగు
- ఖచ్చితమైన సమాచారం అభివృద్ధికి ప్రాణవాయువు
- ఎన్యుమరేటర్లకు సహకరించి, వాస్తవ సమాచారం అందించాలి
- గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్



**అమరావతి**

దేశ చరిత్రలోనే తొలిసారిగా నిర్వహిస్తున్న డిజిటల్ జనగణన ఆధునిక భారత్ వైపు వేస్తున్న ఒక చారిత్రక అడుగు అని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ అభివర్ణించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టమైన ‘జాతీయ జనగణన-2027’లో ప్రజలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఖచ్చితమైన సమాచారమే అభివృద్ధికి ప్రాణవాయువు వంటిదని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా, సమర్థవంతమైన ప్రభుత్వ విధానాలు రూపొందాలన్నా క్షేత్రస్థాయి గణాంకాలు అత్యంత కీలకమని తెలిపారు. రాష్ట్రంలోని లింగ నిష్పత్తి, అక్షరాస్యత వంటి సామాజిక అంశాలను విశ్లేషించడానికి ఈ డేటా పునాదిగా నిలుస్తుందని గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘సెల్ఫ్-ఎన్యుమరేషన్’ సదుపాయాన్ని వినియోగించుకుంటూ, గవర్నర్ పోర్టల్ ద్వారా తన వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. ఈ ప్రక్రియ అత్యంత సులభంగా, పారదర్శకంగా ఉందని పేర్కొన్నారు. సాంకేతికత ద్వారా పౌరులు తమ బాధ్యతను వేగంగా పూర్తి చేసే అవకాశం ఉందని తెలిపారు. ‘వికసిత భారత్ - వికసిత ఆంధ్రప్రదేశ్’ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని గవర్నర్ ఆకాంక్షించారు. వివరాల సేకరణ కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి, వాస్తవ సమాచారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి - మిగతా3లో



## ఉత్తరాది, దక్షిణాది భేదాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు

- 2029లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్న అమిత్ షా
- ఒక ఎంపీ లక్షల మంది ప్రజల సమస్యలను ఎలా వినగలరన్న హోం మంత్రి

# పేద పిల్లలకు అండగా 'బ్రెడ్' సంస్థ



పాఠశాల విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా బయటి ప్రపంచంపై అవగాహనను కల్పించే ఉద్దేశంతో, వారిలో పుస్తక పఠనాసక్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తోంది బేసిక్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్?మెంట్ సొసైటీ సంస్థ. విద్యార్థులు పుస్తకాలను కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి పేద విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందిస్తోంది. 1989లో స్థాపించిన ఈ సంస్థ తెలుగు రాష్ట్రాల్లోని వేల పాఠశాలల్లో బాలల గ్రంథాలయాలను నిర్వహిస్తూ విజ్ఞానవ్యాప్తికి కృషిచేస్తోంది.

నేపథ్యం: బ్రెడ్ సంస్థ మొదటి రోజుల్లో ఆర్థికంగా వెనుకబడినటువంటి విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడమే లక్ష్యంగా పనిచేసింది. అదే విధంగా 2009 నుంచి బాలల గ్రంథాలయ స్థాపనకు శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో 2,000 గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్?లో 1184, తెలంగాణలో 816 గ్రంథాలయాలు ఏర్పాటు కాగా,అందులో ఒక్క ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే 152 ఉన్నాయి. ఒక్కొక్క గ్రంథాలయం ఏర్పాటుకు ప్రస్తుతం రూ.35,000 చొప్పున వ్యయం చేస్తుండగా ఇప్పటి వరకు మొత్తం రూ.4 కోట్లను ఖర్చు చేశారు. ఈ గ్రంథాలయాల ఏర్పాటు వెనుక ఎంతో మంది దాతల సహకారం మరవలేనిది. దాదాపు 1000 మందికి పైగా దాతలు ఆర్థిక సాయం అందించారు. ఇందులో మొత్తం రూ. 1.25 కోట్లు వితరణ చేసి ఉప్పల కాంతారావు, రజిని దంపతుల సంస్థకు సహాయంగా నిలిచారు. అదే విధంగా తెలంగాణకు చెందినటువంటి డాక్టర్ అశోక్ కాచె రూ.75 లక్షలు అందించారని బ్రెడ్ సంస్థ ఉపాధ్యక్షుడు మేకా విజయసాయి తెలిపారు. ఇందులో ప్రధానంగా బ్రెడ్ సంస్థ ప్రతి పాఠశాలకు ప్రారంభంలో దాదాపు 650 వైవిధ్యమైన పుస్తకాలను అందిస్తోంది. 2018-19 నుంచి ఏటా కొత్తగా 40 పుస్తకాలను పంపుతోంది. పిల్లలను ఆకర్షించే విధంగా రంగుల బొమ్మలతో కూడినటువంటి పుస్తకాలను బీరువాల్లో భద్రపరుస్తారు. ఇందులో 5 రిజిస్టర్లు, పుస్తకాలకు సంబంధించిన జాబితాను సంస్థే సమకూరుస్తుంది.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా వాలంటరీ స్టూడెంట్ లైబ్రేరియన్ విధానాన్ని బ్రెడ్ ప్రవేశపెట్టింది. ఇందులో ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి, వీరికి పుస్తకాల పంపిణీ, సేకరణ బాధ్యతలను అప్పగిస్తారు. కనీసం 10 పుస్తకాలను చదువుకుని మంచి సమీక్షలను రాసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుల సిఫార్సుతో బహుమతులు, ధ్రువపత్రాలను అందిస్తారు. అంతేకాకుండా టాటా ఇన్?స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ వంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు నిర్వహించిన పలు సర్వేల ప్రకారం ఈ పుస్తకాలను విద్యార్థులే కాకుండా వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చదువుతున్నట్లు గుర్తించారు. దీనివల్ల కుటుంబాల్లో సాన్నిహిత్యమనేది పెరగడమే కాకుండా పిల్లల్లో లేఖన సామర్థ్యం, సంభాషణా చాతుర్యం మెరుగుపడుతున్నాయి. బ్రెడ్ సంస్థలోని సభ్యులు ఏ విధమైన జీతభత్యాలను తీసుకోకుండా తమ సొంత ఖర్చులతో సేవలందిస్తుండటం మరో విశేషం.

# బలమైన వ్యూహంతో కమలం

-మొదటిపేజీ తరువాయి

ఉంటే అది బీజేపీ కూడా అధికారంలో ఉన్నట్లే లెక్క అనుకోవాలి అన్న మాట అక్షర సత్యం. ఏపీలో బీజేపీకి ప్రత్యర్థిపార్టీ అనేది లేదు. ఉన్న జాతీయ కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు లేదు. రాష్ట్ర విభజన కారణంగా ఏపీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ప్రజలు దూరం పెడుతున్నారు. అది బీజేపీకి వరంగా మారింది. అందుకే ఏపీలో ఎవరు అధికారంలోకి వచ్చినప్పటికీ పెద్దగా రాజకీయంగా ఇబ్బంది ఉండదన్నది వాస్తవం. అందుకే ఏపీలో పార్టీని బలోపేతం చేయడంపై కూడా పెద్దగా నేతలు ఫోకస్ పెట్టడం లేదన్న వాదనలు కూడా ఉన్నాయి.బీజేపీ కేంద్ర నాయకత్వానికి ఏపీ ఒక్కటే ముఖ్యం కాదు. దేశంలో అన్ని రాష్ట్రాలు ముఖ్యం. ప్రధానంగా తాము బలంగా ఉన్న రాష్ట్రాల్లో మరింత బలపడాలంటే అక్కడ ఎక్కువ నిధులు కేటాయించాలి. అలాగే ఎక్కువ సంఖ్యలో ప్రాజెక్టులు ఇవ్వాలి. అప్పుడే అక్కడ మరింత బలోపేతం అవుతామన్నది బీజేపీ ఆలోచన. బీజేపీకే కాదు.. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ నాయకత్వం ఆ విధంగానే ఆలోచిస్తుంది. బీజేపీ తప్పిదం ఇందులో ఏమాత్రం లేదు. బీజేపీ 2029 ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ లో బలోపేతం చేసుకునే దిశగా ప్రయత్నాలు ప్రారంభించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎందుకంటే తమకు ఉత్తరాదిన ఉన్న బలం సరిపోతుంది. అలాగని ఉత్తరాదితో సరిపెట్టుకోకుండా.. దక్షిణాదిన కూడా ప్రాంతీయ పార్టీలను బలహీన పర్చి, తాను బలపడేందుకు ప్రయత్నిస్తుందన్నది విశ్లేషకుల అంచనా. అందుకే బీజేపీకి ఎటు చూసినా ఏపీ విషయంలో లక్కు ఉన్నట్లే కనిపిస్తుంది.

**ఫ్యాన్ పై విమర్శల వెల్లువ**

ఏపీ లో రాజకీయ పార్టీలు అన్నీ ఒక తాను ముక్కలే. టీడీపీ ఎటూ ఎన్డీఏ భాగస్వామి. అందుకే దానిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. పార్లమెంటు లో ఏ బిల్లు పెట్టినప్పటికీ టీడీపీ ఖచ్చితంగా మద్దతు తెలపాల్సిందే. కానీ వైసీపీ ఏపీలో ప్రతిపక్షంలో ఉంది. ఒక రకంగా చెప్పాలంటే గత ఎన్నికల్లో బీజేపీ కూటమిని ఎదుర్కొని అది 11 స్థానాలకు పరిమితమయింది. అలాంటి వైసీపీ కేంద్ర ప్రభుత్వం



ప్రతిపాదించే ప్రతి బిల్లుకు ఆమోదం తెలుపుతూ.. తలాడిస్తూ ఉండటం.. బీజేపీకి అండగా నిలుస్తుంది. ఇది రాజకీయంగా వైసీపీకి కొంత నష్టం చేకూరుస్తుందన్నది అందరి వాదన. పొరుగున ఉన్న తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పార్టీలను చూసి అయినా నేర్చుకోండంటూ హితవు చెబుతున్నారు.డీ లిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తెలిసినా తలాడించే పార్టీని ఏపీ ప్రజలు ఎందుకు విశ్వసించాలన్న ప్రశ్న సోషల్ మీడియాలో ఎదురవుతుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏ మాత్రం ఆదుకోవడం లేదు. పోలవరం ప్రాజెక్టుకు మినహా.. రాజధాని నిర్మాణానికి కూడా కనీసం నిధులను కూడా ప్రత్యేకంగా కేటాయించలేదు. అలాగే పునర్విభజన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. అలాంటి కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవడంపై జగన్ పార్టీ నిసోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. బీజేపీకి బీ టీంగా వ్యవహరిస్తున్నారు.రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన జగన్ కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ నేతల వాదన మరోలా ఉంది. కాంగ్రెస్ పార్టీ తమ పార్టీ అధినేతను పదహారు నెలల పాటు జైలులో ఉంచిందని, రాష్ట్ర విభజనకు కారణమయిన కాంగ్రెస్ తో తాము ఎలా చేతులు కలుపుతామని ప్రశ్నిస్తున్నారు. అయితే రాష్ట్ర విభజన జరిగి పదేళ్లకు పైగా అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి స్వార్థ ప్రయోజనాల కోసం ఫ్యాన్ పార్టీ పాకులుండుతుందని, అందుకే ఇలా వ్యవహరిస్తుందని సోషల్ మీడియాలో వైసీపీని విమర్శిస్తున్నారు.

# స్టీల్, సిమెంట్, కంకర లేకుండా ఇళ్లు

**విజయవాడ :** ఇల్లు నిర్మించాలంటే స్టీల్, సిమెంట్, కంకర, ఇసుక వంటివి అవసరం. కానీ ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులలో ఇల్లు నిర్మించారు ఆర్కిటెక్ట్ కరుణాకర్ రెడ్డి. మూడున్నర వ్యవధిలోనే పాత పద్ధతిలో మోడ్రన్ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు. ఈ విధానంలో సహజ వనరుల వినియో గం 70 శాతం తగ్గుతుందని చెప్తున్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని ఉపయోగించి, ఇలాంటి పర్యావరణహిత ఇల్లు కట్టినట్లు తెలిపారు.ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అనేది పెద్దల సామెత. ఇళ్లు కట్టాలన్నా, పెళ్లి చేయాలన్నా బోలెడు తతంగం ఉంటుందనేది దాని ఉద్దేశం. పెళ్లి సంగతి పక్కనబె డితే.. ఇల్లు కట్టాలంటే మాత్రం చాలా కావాల్సి ఉంటుంది. మనం కోరుకున్న రీతిలో, మనకు నచ్చిన విధంగా, పర్యావరణహితంగా ఇల్లు కట్టడమంటే చిన్నపాటి యజ్ఞం చేసినట్టే. ఇక ఇల్లు కట్టాలంటే ఇసుక, సిమెంట్, కంకర, స్టీల్ వంటి నిర్మాణ సామాగ్రి, వాటికి అయ్యే ఖర్చు తడిసి మోపెడు అవుతుంటుంది. అయితే ఇవేవీ లేకుండానే పాతకాలం నాటి పద్ధతులు ఉపయోగించి అధునాతనమైన , అందమైన పర్యావరణహిత ఇల్లు కట్టొచ్చని చెప్తున్నారు కరుణాకర్ రెడ్డి అనే ఆర్కిటెక్ట్. ఈ విధానంలో ఆయన ఇల్లు నిర్మించారు. స్కాట్లాండ్‌లో తన చదువు పూర్తి చేసిన కరుణాకర్ రెడ్డి.. పర్యావరణ అనుకూల ఇళ్లను నిర్మించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో.. కంకర, సిమెంట్, స్టీల్, ఇసుక వంటివి



ఏవీ అవసరం లేకుండానే అందమైన పర్యావరణహిత ఇళ్లను నిర్మించవచ్చని నిరూపిస్తు న్నారు. ఇల్లు కట్టే స్థలంలోని మట్టికి డంగు కలిపి.. ఈ ఎకో ఫ్రెండ్లీ ఇల్లు నిర్మించారు కరుణాకర్ రెడ్డి. మరోవైపు పాతకాలంలో భవనాలు ఎలా నిర్మించేవారో అలాంటి విధానాన్ని ప్రస్తుత తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఇలా సంప్రదాయ పద్ధతిలో ఎకో ఫ్రెండ్లీ ఇళ్లు నిర్మిస్తున్నట్లు కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు.సాధారణంగా ఇళ్లు కట్టే విధానంలో ప్లాస్టింగ్ చేస్తుంటారని.. దీని వలన వేడి ఉత్పత్తి కావటమే కాకుండా, కార్బన్ డై యాక్సైడ్ విడుదల అవుతుందని ఈయన చెప్తున్నారు. అలాగే ఇసుక, ఇటుక, కంకర వంటివి కావాల్సి వస్తుందని.. దీంతో వనరులు తగ్గిపోతున్నాయన్నారు. ఇలాంటివి పెద్దగా అవసరం లేకుండానే మనకు ఉన్న స్థలంలోని మట్టిని ఉపయోగించి, మన చుట్టూ ఉన్న వాటితోనే ఇల్లు కట్టినట్లు చెప్తున్నారు. పాతకాలం నాటి విధానాన్ని రీడిజైన్ చేసి మూడున్నర నెలలో ఇల్లు కట్టినట్లు తెలిపారు.మరోవైపు ఈ విధానంలో ఇల్లు కట్టాలంటే ముందుగా ఇల్లు కట్టే స్థలంలోని మట్టిని, నేల స్వభావాన్ని పరీక్షిస్తారు. ఆ తర్వాత ఆ ఇంటిని రాయితో కట్టాలా లేక పూర్తిగా మట్టిగోడలు సరిపోతాయా అనేది నిర్ణయిస్తారు. ఇంటిని కట్టే స్థలంలోని నేల స్వభావాన్ని అనుసరించి, రాతితో కట్టాలా, పూర్తిగా మట్టిగోడలు నిర్మించాలా, ఎంత ఎత్తులో గోడలు కట్టాలనే విషయాలను డిజైన్ చేసుకుంటామని కరుణాకర్ రెడ్డి చెప్తున్నారు. ఇంటి రూఫ్ నిర్మాణం విషయానికి వస్తే పాతకాలంలో మాదిరిగా దూలాలను ఏర్పాటు చేసి.. దానిపై డంగుతో కలిసి స్లాబ్ వేస్తామంటున్నారు. ఈ విధానంలో ఇల్లు కట్టడం ద్వారా సహజ వనరుల వినియోగాన్ని 70 శాతం వరకూ తగ్గించవచ్చంటున్నారు.ఈ విధానంలో సిమెంట్, ఇనుము బదులుగా సున్నం, మట్టి, కలప వంటి ప్రకృతి సిద్ధమైన పదార్థాలను ఉపయోగిస్తారు. దీంతో ఈ ఇల్లు వేసవిలో చల్లగా, శీతాకాలంలో వెచ్చగా ఉంటాయని.. మట్టి గోడలు సహజసిద్ధంగా వెంటిలేషన్ అందిస్తాయని అంటున్నారు.

## దేశ భవిష్యత్తును నిర్ణయించే 'జనగణన'లో ప్రజలంతా పాల్గొనాలి

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ఏ ఒక్క వర్గం కూడా అభివృద్ధి ఫలాలకు దూరం కాకూడదనే లక్ష్యంతో జరుగుతున్న ఈ బృహత్తర కార్యాన్ని విజయవంతం చేయాలని గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ కోరారు.

**34 అంశాలను స్వయంగా నమోదు**

జాతీయ జనగణన 2027లో భాగంగా తొలిసారి డిజిటల్ స్వీయ గణన విధానం ప్రారంభమైందని, దీని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టరు జి.లక్షీశ తెలిపారు. ప్రజలు https://se.census.gov.in పోర్టల్ ద్వారా ఇంటి వివరాలు, సౌకర్యాలు వంటి 34 అంశాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఈనెల 30 వరకు జరిగే ఈ ప్రక్రియలో అంతా భాగస్వాములు కావాలని కోరారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ వల్ల ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చే వరకు వేచి చూడాల్సిన అవసరం లేదని వీలైన సమయంలో, ఇంట్లోనే కూర్చుని ఆన్‌లైన్ ద్వారా వివరాలను త్వరగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేయడం వల్ల తప్పులు దొర్లే అవకాశం ఉండదని పేర్లు, వయసు, వృత్తి వంటి అంశాల్లో ఖచ్చితత్వం ఉంటుందన్నారు. వ్యక్తిగత వివరాలను నేరుగా ప్రభుత్వ పోర్టల్‌లో భద్రపరచవచ్చని, మధ్యవర్తుల ప్రమేయం ఉండదు కాబట్టి సమాచారం సురక్షితంగా ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన తర్వాత, ఎన్యుమరేటర్ భౌతికంగా ఇంటికి వచ్చినప్పుడు కేవలం ఆ డేటాను ధ్రువీకరిస్తే సరిపోతుందని దీనివల్ల ప్రక్రియ చాలా వేగంగా పూర్తవుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టరు జి.లక్షీశ తెలిపారు.

**క్షేత్రస్థాయిలో ఇళ్ల జాబితా, వసతుల గణన**

జనగణన-2027లో భాగంగా మొదటిదశ కింద నిన్న(గురువారం) నుంచి ఇళ్ల లెక్కింపు, వాటిలో వసతుల గణన ప్రారంభం అయ్యింది. ఈసారి డిజిటల్‌గా నిర్వహిస్తుండటంతో పాటు, స్వీయగణన సదుపాయం కల్పించారు. ఏప్రిల్ నుంచి ఈనెల 30 వరకు 15 రోజులపాటు స్వీయగణనకు అవకాశం ఉంటుంది. తర్వాత మే 1 నుంచి 30 వరకు ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇళ్ల జాబితా, వసతుల గణన చేపట్టనున్నట్లు ఏపీ జనగణన అధికారి జె. నివాస్ స్పష్టం చేశారు. స్వీయగణనలో ప్రజలు పోర్టల్ ద్వారా తమ మొబైల్ నంబరుతో లాగిన్ అయి, గృహాన్ని జియో-ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయొచ్చు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక స్వీయగణన ఐడీ జనరేట్ అవుతుంది. దానిని తర్వాత పరిశీలనకు వచ్చే ఎన్యుమరేటర్‌కు అందజేసి, ధ్రువీకరించుకోవాలి. స్వీయగణన ఐచ్ఛికమే. అక్కడ నమోదు చేయకపోయినా, ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు తెలియజేస్తే చాలు.

## నాలుగు రోజులు భీమవరంలో "హాట్ ఎయిర్ బెలూన్" ఫెస్టివల్

-మొదటిపేజీ తరువాయి

ఆనందకరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, యువత, కుటుంబాలు ఈ రైడ్‌ను సురక్షితంగా, ఆనందంగా ఆస్వాదించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఒకేసారి ఆరుగురు వరకు ఈ బెలూన్‌లో సుమారు 200 అడుగుల ఎత్తుకు ఎగరగలరని ఆమె అన్నారు. ఈనెల ఏప్రిల్ 17 నుంచి 20 వరకు నాలుగు రోజుల పాటు ఈ హాట్ ఎయిర్ బెలూన్ రైడ్ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వివరించారు.

**ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం మాత్రమే**

ప్రతిరోజూ ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు, సాయంత్రం 7:30 నుంచి 8:30 గంటల వరకు మాత్రమే రైడ్స్ అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. ఒక్కొక్కరికి రూ.1600/- లుగా రుసుమును నిర్ణయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ముందస్తుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. వేసవి సెలవుల సందర్భంగా ఈ కార్యక్రమం ప్రజలకు ఒక వినూత్న అనుభవాన్ని అందిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భీమవరం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగరాణి కోరారు. ఈ కార్యక్రమంలో భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రవీణ్?కుమార్?రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అదనపు మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, వ్యవసాయ సంయుక్త సంచాలకులు జెడ్.ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రావి రాంబాబు, నిర్వాహకులు విజయరామరాజు, తేజ, సాహిత్య, మౌనిక, పట్టణ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడాదిలో 14 కోట్ల లడ్డూల విక్రయం

**తిరుమల :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల అమ్మకాలు రికార్డు స్థాయిలో పెరిగాయి.



2025-2026కు సంబంధించి 13,95,43,231 లడ్డూలను విక్రయించారు. 2025-2026 (ఏడాదిలో)లో అదనంగా 1.76 కోట్ల లడ్డూ ప్రసాదాలను విక్రయించారు. ఈ లడ్డూ విక్రయాల ద్వారా రూ.567 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది టీటీడీ ప్రస్తుతం రోజుకు 4 లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ వివరాలు ఇలా ఉన్నాయితిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు. స్వామివారి దర్శనం తర్వాత లడ్డూ ప్రసాదాలను తీసుకుంటారు. గత ఏడాది కాలంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల విక్రయాలు భారీగా పెరిగాయి. 2025-2026 వార్షిక ఏడాదిలో రికార్డు స్థాయిలో లడ్డూ ప్రసాదాలు విక్రయించారు. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు మొత్తం 13,95,43,231 లడ్డూలను భక్తులకు విక్రయించారు. 2024-2025 విషయానికి వస్తే 12,18,53,535 లడ్డూలను అమ్మారు. 2024-2025తో పోలిస్తే.. 2025-2026 (ఏడాదిలో) అదనంగా 1.76 కోట్ల లడ్డూలను విక్రయించారు. ప్రస్తుతం టీటీడీ రోజుకు 4 లక్షల లడ్డూలను తయారు చేస్తోంది.. శ్రీవారిని దర్శించుకునే ప్రతి ఒక్క భక్తుడికి ఒక లడ్డూను ఉచితంగా ఇవ్వడంతో పాటు అదనంగా కావాలనుకునే వారికి రూ. 50కి ఒకటి చొప్పున లడ్డూ అందిస్తోంది. 2025-2026 వార్షిక ఏడాదిలో లడ్డూల విక్రయాల ద్వారా రూ. 567 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు ఏప్రిల్ 30 నుంచి మే 02వ తేదీ వరకు భక్తి, వైభవాలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ముందు ఏప్రిల్ 29న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరగనుంది. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవ సేవలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించబడుతుంది. రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులకు దర్శనమిస్తూ కటాక్షిస్తారు.వసంతోత్సవాలను పురస్కరించుకుని ఏప్రిల్ 28వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం విశేషంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమం చేపడతారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి మొదలైనవన్నీ పవిత్రజలంతో శుద్ధి చేయబడతాయి. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. ఈ ఉత్సవాల నిర్వహణ కారణంగా ఏప్రిల్ 28 మరియు ఏప్రిల్ 30 నుంచి మే 02వ తేదీ వరకు కళ్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది.

## చౌడేశ్వరి అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పూజలు

**- రాహుకాల దీపాలు, రాహుకాల పూజలు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 17

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారి జన్మతిథి అయిన అమావాస్య సందర్భముగా ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు, కూష్మాండ గుమ్మడి కాయ, కొబ్బరికాయ దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ఈరోజు అమావాస్య కావడంతో అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడిబయ్యము,కుంకుమార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుంద న్నారు .ప్రత్యేకించి ఆది,మంగళ,శుక్రవారములు, పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్టాండ్ లోకి ఆటోలు రాకుండ చర్యలు చేపట్టండి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 17

వేంపల్లెలోని ఆర్టీసీ బస్టాండ్ లోకి ఆటోలు రావడంతో బస్సులకు ఇబ్బందికరంగా మారుతున్నదని కాబట్టి బస్టాండ్ లోకి ఆటోలు రాకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ కంట్రోలర్ పెద్దిరెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు కోరారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్ లో సిఐ నర్సింహులులకు ఆర్టీసీ కంట్రోలర్ పెద్దిరెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు కలిసి వినతి పత్రం అందజేశారు. బస్సులు వచ్చినప్పుడు ఒక్కసారిగా ఆటోలు కూడ వరుసగా బస్టాండ్ లోకి వస్తుడడంతో చిన్న చిన్న ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని కాబట్టి ఆటోలు లోపలికి రాకుండా ప్రయాణికులు బస్టాండ్ బయటికి వచ్చిన తర్వాత ఎక్కించుకోవాలని కోరారు. బస్టాండ్ లోపల ఆటోలు అడ్డంగా ఉండి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన బస్సులు కొద్ది సేపు కదలలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. బస్టాండ్ లోపలికి వచ్చే ఆటోలకు జరిమానాలు విధించాలని కోరారు. ఆటోలు బస్టాండ్ లోకి రాకుండా చర్యలు తీసుకొంటామని ఆర్టీసీ సిబ్బందికి సిఐ నర్సింహులు హామీ ఇచ్చారు.

## రాయలసీమకు బిజెపి ఒక శనిగ్రహం.

**- వైకాపా టిడిపిలు రాహు కేతువులు.**

**- రాయలసీమ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 17

రాయలసీమకు బిజెపి ఒక శని గ్రహములా,వైకాపా, టీడీపీలు రాహు కేతువులుగా దాపురించాయని, రాయలసీమ అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ పై మూడు పార్టీల పాలనలో రాయలసీమకు నవ మోసాలు జరిగాయని ధ్వజమెత్తారు. అవి 1.1937 నాటి శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారము రాజధాని, హైకోర్టుల్లో ఒకటి రాయలసీమలో ఏర్పాటు చేయాలి. కానీ పై రెండింటిలో ఒకటి కూడా రాయలసీమలో ఏర్పాటు కాలేదు . ఈ విధంగా రాయలసీమకు శాశ్వత అన్యాయం జరిగింది. 2. ప్రత్యేక హోదా రాష్ట్రం తో పాటు రాయలసీమకు కూడా సంజీవని లాంటిది రాష్ట్రంతో పాటు రాయలసీమ హక్కు. ఇది భిక్ష కాదు. అయినప్పటికీ అమలు కాలేదు. 3. విభజన చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారము కేంద్ర ప్రభుత్వము రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాలి.కానీ ఇవ్వలేదు. 4. విభజన చట్టంలో 13వ షెడ్యూల్డ్ ప్రకారము కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం నిర్మించాలి కానీ నిర్మించలేదు. 5. విభజన చట్టంలో 13వ షెడ్యూల్డ్ ప్రకారము దుగరాజపట్నం వద్ద మేజర్ ఓడరేవు నిర్మించాలి. కానీ నిర్మించలేదు. వేంపల్లెలో అన్న క్యాంటీన్. పులివెందుల నియోజకవర్గంలో ఉన్న వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ.దాదాపు 50 వేల జనాభా ఉంటుంది. వేంపల్లి, చక్రాయపేట, వేముల, వీరప్పనాయన పల్లి, పెండ్లిమర్రి మండలాలకు కూడలి. నిరంతరము కార్మికులతో, ప్రజలతో, ప్రయాణికులతో క్రిక్కిరిసి ఉంటుంది. ఇక్కడ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కాబట్టి వేంపల్లి లో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## అనాథ వృద్ధులకు అన్నదానం చేసిన దాతలు.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 17

స్థానిక నాగమ్మ నగర్ లోని మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలోని అనాథ వృద్ధులకు దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక నాగమ్మ నగర్ లో ఉన్న అనాథ ఆశ్రమంలో చక్రాయపేట మండలం గండి కొవ్వురు గ్రామానికి చెందిన రాజగోపాల్ రెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే స్విట్స్, పండ్లు పంపిణీ చేశారు. తన కుమారుడి పేరు మీద అనాథ వృద్ధులకు ఆదుకొనేందుకు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు సరస్వతమ్మ, హరిత, ప్రతిభ, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, రవీంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి తూపల్లె వెంకటనారాయణ రెడ్డి, రవీంద్ర, ఆశ్రమ నిర్వహకులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

**- సిబ్బందికి 6 నెలల నుంచి జీతాలు అందడం లేదు.**

**- సమస్యలు పరిష్కరించకపోతే నిరాహార దీక్షలు చేపడుతాం.**

**- కాంగ్రెస్ ఇంఛార్జీ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి.**





వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 17 మేజర్ పంచాయతీ అయిన వేంపల్లె గ్రామ పంచాయతీలో నెలకొన్న పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జీ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక ఎంపిడిఓ కుళాయమ్మకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పారిశుధ్య, వివిధ సిబ్బందికి జీతాలు అందడం లేదని, దీంతో వేంపల్లె పంచాయతీ పరిధిలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే పడి దుర్వాసన వెలువడుతుందని, అలాగే మురికి కాలువల్లో నీరు. ఎక్కడ చూసినా పారిశుధ్యం అధ్వానంగా తయారై ఉన్నందున విష జ్వరాలు ప్రభలుతున్నాయని, ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్లామన్నారు.దీంతో ఎంపిడిఓ కుళాయమ్మ సానుకూలంగా స్పందించి వీటిపై హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండలాధ్యక్షులు రామకృష్ణ, చక్రాయపేట మండలాధ్యక్షులు రామాంజనేయులు రెడ్డి,కిస్సాన్ సెల్ పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులు బద్రీనాథ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డా.సుబ్రమణ్యం, నాయకులు వేమయ్య ,రాఘవయ్య, పంచాయతీ ఈఓ నాగభూషణ్‌రెడ్డి, పంచాయతీ పారిశుద్ధ సిబ్బందీ తధీతరులూ పాల్గొన్నారు

# పులివెందులలో సంచలనం-ఇంటర్‌తోనే క్యాంపస్ ఉద్యోగాలు

**- శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజీలో తొలి క్యాంపస్ సెలక్షన్స్**

**- హెచ్‌సిఎల్ ద్వారా 22 మంది విద్యార్థులకు అవకాశం**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 16 పులివెందుల విద్యారంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టుతూ, పులివెందుల పట్టణంలోని శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజీలో మొట్టమొదటి సారిగా ఇంటర్మీడియట్ స్థాయిలోనే క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఇది గొప్ప అవకాశంగా నిలిచిందని, ఇంటర్మీడియట్‌లో 75 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించగా, మొత్తం 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ హెచ్‌సిఎల్ ద్వారా ఈ ఎంపిక ప్రక్రియ కొనసాగింది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఈ నారాయణరెడ్డి డైరెక్టర్లు నీరజారెడ్డి ,పీవీ సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ పులివెందులలో తొలిసారిగా ఇంటర్మీడియట్ స్థాయిలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించడం విశేషమని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాది పాటు ట్రైనింగ్ అందించడంతో పాటు, సంవత్సరానికి రూ.2,64,000 ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా, ఉద్యోగంతో పాటు ఉన్నత చదువులకు కూడా సంస్థల ద్వారా అవకాశాలు కల్పించబడతా యని తెలిపారు. వచ్చే సంవత్సరాల్లో మరిన్ని ప్రముఖ కంపెనీలను తీసుకురావడానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పులివెందుల విద్యార్థులకు నూతన దిశను చూపించిందని, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతు బలం -- రైతు ఐక్యత

**- జాగ్రత్తగా అమ్మండి మంచి ధర పొందండి**

**- తొందరపాటు నిర్ణయాలు కాకుండా, ఆలోచించి చీని కాయలు అమ్మకం చేయండి.**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 17

మంచి ధర ఉన్నప్పుడు చినీ కాయలు అమ్మడం అనేది రైతులకు లాభదాయకమైన నిర్ణయం.మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులను గమనించి, గరిష్ట ధర ఉన్నప్పుడు విక్రయించాలి. ప్రస్తుతం చీని తోటల్లో కాయలు దాదాపు పూర్తిగా అయిపోయి, సుమారు 10% కాయలు మాత్రమే మిగిలి ఉన్నట్లు సమాచారం. మార్కెట్‌లో సరుకు తగ్గిపోవడంతో చీని ధర రోజు రోజుకు పెరుగుతున్నది. ప్రస్తుతం ధర సుమారు ?42,000 వరకు నడుస్తోంది.రైతు సోదరులు తొందరపడి, మధ్యవర్తుల మాటలు నమ్మి, ఎలా పడితే అలా తక్కువ ధరలకు అమ్మి నష్టపోవద్దు. మార్కెట్ పరిస్థితులను గమనించి, సరైన సమయానికి, సరైన కొనుగోలుదారునికి అమ్మితే మంచి లాభాలు పొందే అవకాశం ఉంది.వ్యాపార వర్గాల అంచనాల ప్రకారం, ఈ సంవత్సరం చీని ధర అంచనాలకు మించి పలికే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అందువల్ల రైతులు కాయల నాణ్యతను కాపాడుతూ, జాగ్రత్తగా అమ్మకాలు జరపాలని కోరడమైనది. రైతులు ఒకరితో ఒకరు సమాచారం పంచుకొని, మార్కెట్ రేట్లుతెలుసుకుంటూ ముందుకు వెళితే ఇంకా మంచి ప్రయోజనంఉంటుంది.తొందరపాటు నిర్ణయాలు కాకుండా, ఆలోచించి అమ్మకం చేయండి.రైతు బలం -- రైతు ఐక్యత జాగ్రత్తగా అమ్మండి మంచి ధర చీనీ రైతులుపొందండి.

# మున్సిపల్ కమిషనర్ కు అభినందనలు తెలిపిన తూగుట్ల రాఘవరెడ్డి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 17

పులివెందుల మున్సిపాలిటీ లో ఇంచార్జ్ కమిషనర్ గా ఉన్న మునికుమార్ రెగ్యులర్ కమిషనర్ గా నియమితులైన శుభ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి గజమాల దుశ్యాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ తో రాఘవరెడ్డి మాట్లాడుతూ తో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా వేసవిలో ఏ వార్డులో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, మున్సిపాలిటీలో శుభ్రత పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని పలు విషయాలను వారితో చర్చించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ తన కార్యాలయానికి వచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కారం మార్గం చూపే విధంగా చర్యలు చేపడతానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకడప మాజీ జిల్లా కార్యదర్శి వీరభద్ర రెడ్డి, సీనియర్ నాయకుడు బాలాజీ, మైనారిటీ నాయకుడు ఇనయతుల్లా.లు అభినందనలు తెలిపారు.

# వైయస్ జగన్ హయాంలో అభివృద్ధి కంటే అవినీతి అధికం

**- ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కిన ఘనత జగన్ రెడ్డిదే**

**- వైఎస్ జగన్‌పై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ధ్వజం**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 17

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధి కంటే అవినీతి అధికమని, ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కిన ఘనత జగన్ రెడ్డి అని శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం రాయలసీమ అభివృద్ధిపై జగన్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. 2019 ఎన్నికల సమయంలో కడప స్టీల్ ప్లాంట్ నిర్మిస్తేనే 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగు తానని జగన్ చెప్పారని కానీ ఆ హామీని నెర వేర్చకుండానే ప్రజలను ఓట్లు ఎలా అడిగారని రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఇది మాట తప్పడం,మడమ తిప్పడం కాదా అని నిలదీశారు. తన సొంత మేనమామ ప్రాతినిధ్యం వహించే కమలాపురం నియోజకవర్గానికి కూడా జగన్ అన్యాయం చేశారని విమర్శించారు. జి.ఎన్.ఎస్.ఎస్ కాల్వ పనుల పేరుతో వేల కోట్ల రూపాయల టెండర్లు పిలిచారని,కానీ పనులు మాత్రం జరగలేదని ఆరోపించారు.నీటి పారుదల ప్రాజెక్టుల పేరుతో జగన్ తన బంధువులైన రవీంద్రనాథ్ రెడ్డి వంటి వారితో కలిసి కమిషన్లు తీసుకున్నారని,

అభివృద్ధిని విస్మరించారని రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నిర్మించి దశాబ్ద కాలం దాటినా,ఒక్క ఇంచు కాల్వ కూడా తవ్వలేదని, దీనివల్ల కమలాపురం రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..? జగన్ హయాంలో జరిగిన అభివృద్ధి కంటే అవినీతే ఎక్కువగా ఉందని, రాయలసీమ ప్రాంతానికి జగన్ చేసిన మేలు ఏమీ లేదని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పార్టీ పదవుల్లో బ్రాహ్మణులకు స్థానం కల్పించడం హర్షనీయం



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 17 టిడిపి పార్టీ పదవుల్లో బ్రాహ్మణులకు కూడ స్థానం కల్పించడం హర్షనీయమని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు పివిఎస్ వి ప్రసాదరావు, సూగురు రఘునాథరావులు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో 6 మంది బ్రాహ్మణులకు పార్టీ పదవులు ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ తోపాటు నీలాయపాలెం విజయకుమార్, కుసుమకుమారి, టి జ్యోష్ణ శిష్ట, లోహిత్, తడకపల్లె సుధా లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. బ్రహ్మణులకు చోటు కల్పించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. 2024 ఎన్నికల్లో బ్రాహ్మణులు 90శాతం కూటమి ప్రభుత్వం కు మద్దతుగా నిలబడ్డారని తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

### - సిఐ టి. నరసింహులు



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 17

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని సిఐ టి. నరసింహులు హెచ్చరించారు. శుక్రవారం గండి గండి రోడ్డులోని మల్లేశ్వర దేవస్థానం క్రాస్ వద్ద,తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీలో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు మరియు అక్రమ రవాణాపై వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలునడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కిరణ్, డ్రైవర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులే ఆదమరిస్తే అంతే సంగతి





వేముల కదిలించే వార్త ఏప్రిల్ 17

వేముల మండలం పరిధిలోని మబ్బు చింతలపల్లి గ్రామ శివార్ల రోడ్లపై వెళ్లాలంటేనే ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆదమరిస్తే పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆ గ్రామ ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మబ్బు చింతల పల్లె నేటి సరఫరా అవుతున్న పైపులైన్లు లీకేజ్ కావడంతో రోడ్లపైకి నీరు కాలువల తరహా లో ప్రవహించడంతో రోడ్లు గుంతలు ఏర్పడ్డాయని, ఆ రోడ్డు మార్గాన్ని వెళు _న్న వాహనదారులు పాదుచారులు, యు సి ఐ ఎల్ కంపెనీకి వెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులైన పైప్ లైన్ లీకేజ్ సమస్యలను పరిష్కరించాలని కోరుకోవడం జరుగుతుందన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన.




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 17

అగ్నిమాపక శాఖ వారోత్సవాల సందర్భంగా నాలుగు వ రోజు స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్లో అగ్నిమాపక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు ఆసక్తికరంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ప్రాథమిక రక్షణ చర్యలు ఎలా చేపట్టాలి , అగ్నిప్రమాదం లో గాయపడిన వారికీ తక్షణమే ఏవిధమైన సహాయం అందించాలి మొదలగు అనే అంశాలపై అగ్నిమాపక సిబ్బంది సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే అగ్నిమాపక పరికరాల మంటలుద్వారా ఆర్పే విధానం , గ్యాస్ లీకేజీ సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ఎమర్జెన్సీ సమయంలో పాటించాల్సిన నియమాలను అగ్నిమాపక సిబ్బంది చాలా చక్కగా ప్రదర్శన రూపంలో వివరించారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### - మాజీ కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 17

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో సురక్ష కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని బ్రాహ్మణపల్లె ప్రజలు పులివెందుల నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్నటువంటి గవర్నమెంట్ స్కూల్ నందు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా తలనొప్పి మరియు కంటిచూపు విషయమై ఉచిత క్యాంపు సురక్ష కంటి ఆసుపత్రి వారు క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందికావున నియోజకవర్గ బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునివ్వడం జరుగుతుందని తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు. ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని రావాలని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం






పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 17

ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మూడు రోజులు శిక్షణ కార్యక్రమంజిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పులివెందుల ఏపీ కార్ నందు 3 రోజులు శిక్షణలో భాగంగా డిపిఎం పాల్గొని మాట్లాడుతూప్రకృతి వ్యవసాయం ద్వారా శిక్షణ పొందుతున్న ఐ సి ఆర్ పి ల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. వీరు వారి గ్రామాల నందు కరువు ప్రభావాన్ని తగ్గించడానికి రైతుల యొక్క పంటలు సరళనిమార్చుకోవడానికి మోడల్స్ ఏ విధంగా వేయాలి సిబ్బందికి అవగాహన కలిగించి వారిని రైతుల బీడు భూములందు ఎలాంటి మోడల్ వేయటం వలన నష్టం పోకుండా ఉన్నారో తెలియ పరచా లన్నారు. ఆఫ్ మూన్ మోడల్ వేసే రైతులకు ఉపాధి పథకం ద్వారా ప్రయోజనంకలుగుతుందన్నారు. తప్పని సరిగా పీఎండీస్ వేపించాలన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డిపిఎం వసంతకుమారి, ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, మేరీ, చంద్రమౌలేశ్వర్ రెడ్డి ట్రైనర్స్ ,భాస్కర్ రెడ్డి, ప్రతాప్,సునీల్, వీరనారాయణ, గంగిరెడ్డి,చంద్రమ్మ, నూర్జహాత్ , మాధవి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వాహనాలు తనిఖీ- రికార్డ్స్ పరిశీలన

### - హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలి
### - డి.ఎస్.పి మురళి నాయక్, ఎస్సై మధుసూదన్ రెడ్డి






పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 17

పులివెందుల పట్టణ పరిధిలోని బస్టాండ్ సర్కిల్ ప్రధాన రహదారిలో శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిఎస్పి మురళి నాయక్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా డిఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై నడిపిస్తే వాహనాలను సీజ్ చేస్తామని, వాహనదారులు వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు, రికార్డులను తమ వద్ద ఉంచుకోవాలని,ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చునని, వాహనదారులకు పలు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్, డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు, కమిషనర్ ఎన్.మౌర్య.

### - నగరంలోని ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో తెలిసిపోయేలా ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనిచేస్తుంది: స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
### - స్మార్ట్ సిటీ లో ప్రతిష్టాత్మకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు: జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా ఎస్.వెంకటేశ్వర్
### - ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేసిన కెమెరాల వలన ట్రాఫిక్, క్రైమ్ మేనేజ్మెంట్ కి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు
### - స్మార్ట్ సిటీ నిధులతో ఎన్.ఈ.సి, కెల్ట్రాన్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు కమిషనర్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య




తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 17 ఏప్రిల్


తిరుపతిలో స్మార్ట్ సిటీ లో ప్రతిష్టాత్మకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం కచ్చపి ఆడిటోరియం నందు తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నిధులతో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను శుక్రవారం తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కమాండ్ కంట్రోల్ తిరుమలలో ముఖ్యమంత్రి చే ప్రారంభించిన సెంటర్ తో అనుసంధానం చేస్తే స్థానిక ఆలయాలతో పాటు తిరుమల లో జరిగే ఉత్సవాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవచ్చునని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల నుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవచ్చునని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. కమిషనర్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ నిధులతో ఎన్.ఈ.సి, కెల్ట్రాన్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటిగ్రెటెడ్ కమాండ్ కఈ కార్యక్రమం లో హస్తకళల శాఖ చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళిఈ. ఈ. రవి, ఎన్. ఈ. సి., కెల్ట్రాన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాలు మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నియామకం.

వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 17

ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలిగా కడప జిల్లాకు చెందిన వీరణాల గృహ లక్ష్మి ని నియమిస్తూ,జాతీయ అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి శుక్రవారం అధికారిక నియామక పత్రాన్ని జారీ చేశారు.ప్రజా సంకల్ప వేదిక నాయకులు ప్రజా సమస్యల పరిష్కార విభాగం కడప జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్, ప్రజా సమస్యల పరిష్కార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అహ్మద్ అలీ ( సెట్), కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముస్లిం మైనారిటీ షేక్ షబ్బీర్, రాజకీయ విభాగం కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే గంగయ్య, మహిళా విభాగం కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్(2) కలమల్ల ఇంద్రావతి, రైతు విభాగ సంఘం వేంపల్లి మండల ప్రెసిడెంట్ అన్నం రాజశేఖర్ రెడ్డి, మహిళా విభాగం వేంపల్లి మండలం వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవి, వేంపల్లి మండలం ప్రెసిడెంట్ చిన్న ఓబులేసు, ముస్లిం మైనారిటీ విభాగం కడప జిల్లా ప్రెసిడెంట్ బికారి.రేష్మ, మహిళ సాధికార విభాగం కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్( 2) ప్రజా సమస్యల విభాగం వైస్ ప్రెసిడెంట్ మధు, మహిళ సాధికార విభాగం కడప జిల్లా జనరల్ సెక్రెటరీ (2) అనసూయ,వీరనాల గృహలక్ష్మి ని అభినందనలు తెలియజేశారు.





**PRAJA SANKALPA VEDIKA**
IN ASSOCIATION WITH PRAJA SANKALPA VEDIKA SOCIETY - Regd. No : 205/2021
REGD UNDER NITI AAYOG GOVT. OF INDIA UNIQUE ID : AP/2022/0311737
# 8-17-49/28/B2, Near RTC Bus Stand, Revenue Ward No. 08, GIDDALUR, Prakasam Dist, A.P., PIN - 523 357.

**MADHIRE RANGA SAI REDDY** MBA., LLM
ADVOCATE
National President - Praja Sankalpa Vedika
Cell : +91 9059448156

Date 17-04-2026

**PROCEEDINGS OF THE PSVS PRESIDENT**

Rc. No.: PSVS/AP/APPNT/2026-27/0502

**Subject:** Appointment of Mrs. **Veeranala Gruha Lakshmi** as **State President – Women Empowerment Committee** — Orders — Issued — Reg.

**APPOINTMENT ORDER**

In exercise of the powers vested in the undersigned as President, Praja Sankalpa Vedika Society PSVS, Andhra Pradesh, and in accordance with the provisions of the Societies Registration Act, 2001, the Bharatiya Nagarik Suraksha Sanhita, 2023, the Bharatiya Nyaya Sanhita, 2023, the Bharatiya Sakshya Adhiniyam, 2023, and the Information Technology Act, 2000, the following order is issued:

Mrs. **Veeranala Gruha Lakshmi** is hereby appointed as **State President – Women Empowerment Committee** of PSV, AP with immediate effect.

The appointee shall perform his duties with integrity, transparency, accountability, and adherence to the Right to Information principles, ensuring that all activities 0conform to lawful standards and organizational ethics.

The detailed Terms, Conditions, and Legal Provisions applicable to this appointment/order are printed on the reverse side of this document.

Issued under the authority of the President, Praja Sankalpa Vedika Society PSVS, Andhra Pradesh.

PRAJA SANKALPA VEDIKA SOCIETY Regd.No. 205/2021 UID No. AP/2022/0311737 ANDHRA PRADESH

President, Praja Sankalpa Vedika Society

Copy to:
1. The Appointee — Mrs. Veeranala Gruha Lakshmi
2. The General Secretary, PSVS
3. Office File

www.prajasankalpavedika.in
E-mail : psvcentraloffice@gmail.com
Cell : 9059448156, 9491614142

Scanned with CamScanner

# జర్నలిస్టులు ఆరోగ్యం పై శ్రద్ధ చూపండి

- మరణించిన జర్నలిస్టులు కాలువ రమణ ఆంధ్రజ్యోతి రవికుమార్ కుటుంబాలకు సహాయం చేస్తాం
- వర్కింగ్ జర్నలిస్టులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ రవికాంత్ రమణ మచ్చా రామలింగారెడ్డి
- అనంత జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :**

వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడితో ఉండడం వల్ల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా ప్రమాదకరమని జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మేలు జరుగుతుందని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయం నందు జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి సమాచార శాఖ ఏడి బాలకొండయ్య సీనియర్ జర్నలిస్టులు ఆజాద్ మారుతి

**షేక్ బికారి కుళాయి స్వామి వెంకట్ తదితరులు పాల్గొన్నారు**

ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నామని అందుకే కార్యక్రమాలు నిర్వహించామని ఐ క్లినిక్ కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఇటీవల మరణించిన ఆంధ్రజ్యోతి రవికుమార్ సీనియర్ జర్నలిస్ట్ కాలువ రమణ కుటుంబాలను జిల్లా కలెక్టర్ ఆదుకోవాలని వారి కుటుంబాలకు ఉద్యోగము ఇంటి పట్టా ఇల్లు ఆర్థిక సహకారం అందించాలని మచ్చా రామలింగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబాలు ఆంధ్ర జ్యోతి రవికుమార్ కాలువ రమణ కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరపున కావాల్సిన సహకారం ఇవ్వడం జరుగుతుందని పరిశీలించి వారి కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు ఎప్పుడూ జిల్లా యంత్రాంగం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని జర్నలిస్టులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని



కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు ఇటువంటి కార్యక్రమం జర్నలిస్టులకు నిర్వహించడం వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి కృషి అభినందనీయమని అని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు రవికాంత్ రమణ మాట్లాడుతూ జర్నలిస్టులకు తమ సంస్థ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని వచ్చే వారం పరీక్షలు ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని జర్నలిస్టులందరూ ఉపయోగించుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని రవికాంత్ రమణ అన్నారు సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ను రవికాంత్ రమణాను జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ చేతులమీదుగా జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది అనంతరం జిల్లా కలెక్టర్ జర్నలిస్టులను అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆజాద్ ఫోటోగ్రాఫర్ మారుతి మల్లికార్జున రాము బాలు వేణుగోపాల్ శ్రీనివాస్ రెడ్డి సాయి మురళి ప్రకాష్ కృష్ణబాబు శ్రీనివాసులు పెద్ద ఎత్తున జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాజ్యాంగం అందరికీ సమానమే..

## కొండపల్లి ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద ఓబులేసు



కనగనపల్లి, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :

సత్యసాయి జిల్లా కనగనపల్లి మండల కేంద్రంలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా కొండపల్లిలో జరిగిన అవాంఛనీయ ఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం మొత్తం భారత రాజ్యాంగంపైనే నడుస్తోందని, వార్డు మెంబర్ నుంచి దేశ ప్రధాన మంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ద్వారానే ప్రజాప్రతినిధులుగా ఎదుగుతున్నారనే నిజాన్ని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. మనమందరం భారతీయులమని, కులమతాలకు అతీతంగా ప్రతి మనిషిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన వాపోయారు. కొండపల్లి ఘటనకు కారకులైన వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, మాల మహానాడు నాయకులు శీన, కదిరప్ప, వన్నూరు స్వామి, యనమల లక్ష్మీంద్ర, రామకృష్ణ, ముత్యాలు, రామచంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఎస్ ఉద్యోగుల మహా గర్జన గోడ పత్రిక ఆవిష్కరణ



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 17 : కె.ఎస్.ఆర్. కాలేజ్ ఆవరణలో నగరపాలక సంస్థ లోని సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్భంగా మే 1న కడప లో నిర్వహించ తలపెట్టిన సి.పి.ఎస్ ఉద్యోగుల మహా సంకల్ప గర్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని సి.పి.ఎస్ ఉద్యోగుల సమస్యలను వివరిస్తూ పలువురు ఉద్యోగులు సి.పి.ఎస్ అంశంపై ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. ప్రభుత్వం సి.పి.యస్ ను రద్దు పరచాలని ఓ.పి.యస్ ను పునరుద్ధరించాలని ఉద్యోగులందరు ముక్తకంఠంతో నినదించారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వరప్రసాద్ జనరల్ సెక్రటరీ రవికుమార్ జిల్లా నాయకులు సుధాకర్, చిన్నురప్ప, వీరనారప్పా, ముత్యాలరాజు, చంద్ర, అనిల్, ఫణిరాజ్, శ్రీనాథ్, కమల్, మల్లన్న, విమల, శివ, రవికుమార్ ఆదినారాయణ మంజు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయానికి శాప్ చైర్మన్ రవినాయుడు

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఘన స్వాగతం పలికిన అర్బన్ టీడీపీ నాయకులు
- టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన రవినాయుడు
- శుభాకాంక్షలు తెలిపిన అర్బన్ టీడీపీ నాయకులు

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకుల అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, శాప్ చైర్మెన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. నేడు అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా నగరంలోని అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి శాప్ చైర్మన్ రవి నాయుడు విచ్చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి సూచనల మేరకు రవి నాయుడు కి టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీలో రవి నాయుడును టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించింది. దీంతో అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయానికి విచ్చేసిన రవి నాయుడును టిడిపి నాయకులు గజమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం నియోజకవర్గ టిడిపి నాయకులు తనపై చూపిస్తున్న అభిమానాన్ని మరువలేనని ఈ రవి నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర్ టిడిపి అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్,



క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపూటి రమణ, రాజా రావు, సాకే లక్ష్మీనరసింహ, డిష్ నాగరాజు, పొట్లూరి కేశవ నాయుడు, గోపాల్ గౌడ్, చేపల హరి, వన్నూరప్ప, టిడిపి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, రంగాచారి, పరమేశ్వర్, కడియాల కొండన్న, బెస్త పవన్ కుమార్, ఐ టిడిపి నగర అధ్యక్షుడు మధు కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయపాటి బాలప్ప, టిడిపి నాయకులు గోళ్ల సుధాకర్ నాయుడు, తొండపునాటి రమేష్, భక్తవస్తలం నాయుడు, నాయుడమ్మ, ఓంకార్ రెడ్డి, నెట్టెం బాలకృష్ణ, కదిరప్ప, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రలో అవినీతి ఫుల్.. అవగాహన నిల్

- శాప్ చైర్మన్ రవినాయుడు ఆరోపణలు
- రాయదుర్గం పర్యటనలో భాగంగా అనంతపురం రాక
- అర్బన్ టీడీపీ కార్యాలయంలో రవినాయుడుకు ఘన సత్కారం
- రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబుపైనే రోజా విమర్శలు సరికాదన్న రవినాయుడు

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :**

ఆడుదాం ఆంధ్ర కార్యాక్రమంలో అవినీతి చూస్తే ఫుల్ గా ఉందని.. అవగాహన మాత్రం నిల్ గా కనిపించిందని.. శాప్ చైర్మన్ రవినాయుడు విమర్శలు చేశారు. రాయదుర్గం పర్యటనలో భాగంగా ఆయన అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చారు. స్థానిక అర్బన్ టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రవినాయుడు టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన నేపథ్యంలో ఆయన్ని ఘనంగా సత్కరించారు. అనంతరం అర్బన్ టీడీపీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు "ఆడుదాం ఆంధ్ర" పేరుతో క్రీడా శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత ప్రచారం కోసం క్రీడా పరికరాలపై తన ముఖచిత్రాన్ని ముద్రించి టీ-షర్ట్లు, బ్యాట్లు, కిట్లు వంటి సామగ్రిపై వినియోగించారని ఆరోపించారన్నారు. అప్పటి క్రీడా శాఖ మంత్రికి సరైన అవగాహన లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అభిప్రాయపడ్డారు. "ఆడదాం ఆంధ్ర" పేరుతో భారీ కుంభకోణం జరిగిందని, దానికి 'జగన్ మోహన్ రెడ్డి కుంభకోణం' అని పేరు పెట్టవచ్చున్నారు. ఈ వ్యవహారంలో సుమారు 40 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని.. దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా, క్రీడా శాఖ మంత్రిగా పని చేసిన రోజా తనకు రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబు నాయుడుని విమర్శించడం




సరికాదన్నారు. ఆమెకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన వ్యక్తిని తూలనాడుతూ తన మనస్తత్వాన్ని ప్రదర్శించుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం క్రీడా పాలసీ లేకుండానే శాఖను నడిపిందని విమర్శించిన రవి నాయుడు అదే నిధులను సక్రమంగా వినియోగించి ఉంటే ప్రతి జిల్లాకు క్రీడా సామగ్రి అంది ఉండేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ... పెండింగ్‌లో ఉన్న క్రీడా మైదానాలు, స్టేడియంలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా, 3% హారిజాంటల్ రిజర్వేషన్ విధానంలో మెగా డీఎస్సీ ద్వారా 421 పోస్టులను భర్తీ చేసినట్లు వెల్లడించారు. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, తాడిపత్రి, రాయదుర్గం, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో క్రీడా వికాస్ కేంద్రాలను పూర్తిచేసి త్వరలోనే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రవి నాయుడు పేర్కొన్నారు.

## శానిటేషన్ విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు: కమిషనర్ జశ్వంతరావు

- పింక్ టాయిలెట్ల నిర్మాణ స్థలాల పరిశీలించిన -- కమిషనర్






అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, ఏప్రిల్ 17 : నగర కమిషనర్ ఎం. జశ్వంతరావు సూర్య నగర్ సర్కిల్‌లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సెక్రటరీలు ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం క్షేత్రస్థాయి విధులకు కచ్చితంగా హాజరుకావాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం [illegible] ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలో నిర్మించనున్న పబ్లిక్ టాయిలెట్లను కోసం ప్రతిపాదించిన ప్రదేశాలు అనగా, కే.ఎస్.ఆర్ గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాల రోడ్డు మరియు పాతూరు, పూల దుకాణం ప్రాంతాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్, డిప్యూటీ ఇంజనీర్లు సత్యనారాయణ మరియు వెంకటసుబ్బయ్యలతో కలిసి కమిషనర్ పరిశీలించారు.పాతూరు పూలదుకాణం వద్ద వ్యాపారం నిర్వహిస్తున్న తోపుడు బండ్ల వ్యాపారస్తులు తప్పనిసరిగా చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను రోడ్లపై వేయకుండా చెత్తబుట్టల్లోనే వేయాలని సూచించారు. వ్యాపారం ముగిసిన తర్వాత ఆ చెత్తను సమీపంలోని డంపర్ బిన్‌లో వేయాలని తెలిపారు. ఈ నిబంధనలు పాటించని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్ హుస్సేన్, డిప్యూటీ ఇంజనీర్లు సత్యనారాయణ, వెంకటసుబ్బయ్య, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు (x/ఎ) 17వ సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# జనగణన 2027, స్వీయ నమోదు ప్రారంభం -- కమిషనర్ జశ్వంతరావు నమోదు

**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :**

అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో స్వీయ నమోదు (Self Enumeration) ప్రక్రియను నగర కమిషనర్ శ్రీ ఎం. జశ్వంతరావు ఈరోజు స్వయంగా తన వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి కుటుంబం తప్పనిసరిగా స్వీయ నమోదు ప్రక్రియలో పాల్గొని తమ గృహ వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.నగరపాలక సంస్థ సిబ్బంది మరియు నగర ప్రజలందరూ స్వీయ నమోదు కార్యక్రమంలో పాల్గొని, తమ గృహ వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని కమిషనర్ కోరారు.



# ఘనంగా జరిగిన శుక్రవారం శుభంకరిఅమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం









**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :**

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారం జరగనున్న ఒడిబియ్యం కార్యక్రమం ఐదవ వారం బెంగళూరు రోడ్ లోని ముత్యాలమ్మ దేవాలయంలో ఘనంగా జరిగింది .పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ దీపాలతో పూజ ఖడ్గమాల మొదలగు పూజలు నిర్వహించారు. అనంతరంఅమావాస్య రోజున విశేషం గా ముత్యాలమ్మ కు ఒడి బియ్యం పెట్టినారు.54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు.ఆలయ నిర్వాకులు పార్వతమ్మ అమ్మ వారి కార్యక్రమాన్ని శాస్త్రోతంగా నిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి ,సాయి ట్రస్ట్ రాఘవేంద్ర,నరేష్ ,భువన ,డా నవజ్యోతి ,పల్లవి , పద్మ ,శ్రీదేవి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకుందాం..ధర్మతేజ

**- మెగా రక్తదానంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి**

**- రక్తదాతలకు 3 లక్షల ప్రమాద భీమ సౌకర్యం**





**కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :**

అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి, పిల్లలపల్లి, ముప్పలకుంట గ్రామ పంచాయతీలో కార్యకర్తలు, నాయకులతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైసరి కమిటీ మెంబర్ ఆమరా రామ్మోహన్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జులు వన్నూరుస్వామి, నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు అంకె ఓబులేసు, గ్రామ కమిటీ అధ్యక్షులు మధు, శ్రీనివాసులుతో కలసి సమావేశం నిర్వహించారు..తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, విజనరి లీడర్, దేశం గర్వించదగ్గ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రజావేదిక నందు పెద్ద ఎత్తున వేడుకలతో పాటు, మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, రక్తదానం చేసే వారికి 3 లక్షల రూపాయలు ప్రమాద భీమ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు..కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ తిమ్మప్ప చౌదరి, రామకృష్ణ నాయక్, నాగభూషణ, పరిటాల శ్రీనివాసులు, రవినాయక్, విజయ్ నాయక్, ఎర్రిస్వామి నాయక్, శ్రీనివాసులు, రమేష్, నాగయ్య, నాగరాజు నాయక్, పిల్లలపల్లి పత్తిపాటి రాము, తుమాటి హనుమంతరాయుడు, వడ్డే వెంకటన్న, బోయ లక్ష్మన్న, తుమాటి మంజునాథ్, వడ్డే అనిల్, నాగిరెడ్డి హనుమన్న, శ్రీనివాసులు, గోవర్ధన, లక్ష్మీపతి, వడ్డే రమేష్, అనిల్, టైలర్ గోవిందప్ప, ఆశమ్మ, ముప్పలకుంట మాజీ ఎంపీపీ రామచంద్రప్ప, మాజీ సర్పంచ్ చిత్తప్ప, బొజ్జప్ప, గోవిందప్ప, ఎర్రిస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమెటర్లు తదితరులు పాల్గొన్నారు..

# పరిటాల రవి లాంటి నాయకున్ని ఎప్పటికీ మరువలేము.. మాజీ ఎంపీ జయప్రద

**- ఢిల్లీ ఎయిర్పోర్ట్ లో కలసిన సినీనటి, మాజీ ఎంపీ జయప్రద, ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- ఎమ్మెల్యే సునీతను అప్యాయంగా పలుకరించిన జయప్రద**

**- ఎంపీగా ఉన్నప్పుడు మా ప్రాంతానికి నిధులు ఇచ్చారన్న సునీత**

**- మీ ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా ఆహ్వానిస్తే వస్తానన్న జయప్రద**

**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :**

పరిటాల రవి లాంటి నాయకున్ని ఎప్పటికీ మరువలేమని సినీనటి, మాజీ ఎంపీ జయప్రద అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎయిర్ పోర్ట్ లో ఎమ్మెల్యే పరిటాల సునీత, జయప్రద కలిశారు. ఇద్దరు ఎంతో ఆప్యాయంగా పలుకరించుకున్నారు. పలు అంశాల గురించి ముచ్చటించారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో పరిటాల రవీంద్ర మీ ప్రాంతం అభివృద్ధికి నిధులు తీసుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తిరుమల దేవర దేవస్థానం నిర్మాణానికి నిధులు ఇచ్చానన్నారు. ఆ ప్రాంత అభివృద్ధి గురించి రవి ఎంతో తపించేవారని ఈ సందర్భంగా జయప్రద అన్నారు. అంతే కాకుండా ఆయన మహిళలంటే అమితంగా గౌరవించేవారన్నారు. ఆ రోజుల్ని తాను ఎప్పటికీ మరువలేమన్నారు. రాజకీయాల్లో ఒక ధైర్యవంతునిగా, ముక్కుసూటిగా ఉండే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో రవి కూడా ఒకరని అన్నారు. మీ ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా.. తనను ఆహ్వానిస్తే కచ్చితంగా వస్తానన్నారు. పరిటాల కుటుంబంతో తనకున్న అనుబంధం చాలా ప్రత్యేకమని అన్నారు.





# మెగా రక్తదాన శిభిరం


**- MLA అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో.. జవీ చంద్రబాబు జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు**

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :
తేది: 20-04-2026సమయం: ఉ. 07:00 గంటలకువేదిక: ప్రజావేదిక, కళ్యాణదుర్గం రక్తదానం చేసే దాతలకు రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో ఒక్కొక్కరికి 3 లక్షలు ప్రమాద బీమా సదుపాయంరక్తదాతలకు ముఖ్యమైన సూచనలు: 1. రక్తదాతలు మీ వెంట ఆధార్ జిరాక్స్ కాపీని తప్పకుండా తెచ్చుకోవలెను2. రక్తదాన శిభిరంలో ప్రత్యేక కౌంటర్ లో నిర్వాహకులు రక్తదానం చేసిన దాతకు ఒక స్లిప్ ఇవ్వటం జరుగుతుంది.3. ఆ స్లిప్ చూపించి శిబిరంలోని ఇన్సూరెన్స్ కౌంటర్లో రక్తదాత ఇన్సూరెన్స్ కోసం దరఖాస్తు పత్రం నింపవలెను4. నింపిన పత్రం ఇన్సూరెన్స్ కంపెనీ కి చేరిన తరువాత రక్తదాతకి 3 లక్షల రూపాయల ప్రమాద భీమా వర్తిస్తుంది.




# కమల్ అమృత్ వాణి-108


జాతీయ, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :
మాతృపితృభ్యాం న సమో దేవో భూమౌ విద్యతే క్వచిత్ । తయోః సేవా పరా పూజా జీవనస్య మహాఫలం ॥తాత్పర్యం.తల్లిదండ్రులే మనకు మొదటి దేవతలు.వారి సేవే గొప్ప పూజ.వారి ఆశీస్సులు జీవనానికి రక్షణ.వారి గౌరవం మన బాధ్యత.తల్లిదండ్రులను గౌరవించినవాడు ఎదుగుతాడు.వారి ప్రేమ అపారమైనది.వారి సేవే నిజమైన ధర్మం.అదే జీవన సార్థకత.-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'



# స్వీయ గణన కార్యక్రమంలో ఈనెల 18వ తేదీన చేపట్టే కార్యక్రమాలు..

**- : ఈనెల 18వ తేదీన పద్మ అవార్డు గ్రహీతలు, క్రీడాకారులు మరియు కళాకారుల వంటి ప్రముఖ వ్యక్తులు తమ వివరాలను నమోదు చేసుకుంటారు..**

అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 17 :- భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జనగణన-2027 ప్రక్రియలో భాగంగా జిల్లాలో మొదటిసారిగా 'స్వీయ గణన' (ూవశ్రీట-జుఅబవఎవతీట్ఆశీఅ) కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది.- స్వీయ గణన కోసం చేపట్టిన 15 రోజుల ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 18వ తేదీన పద్మ అవార్డు గ్రహీతలు, క్రీడాకారులు మరియు కళాకారుల వంటి ప్రముఖ వ్యక్తులు తమ వివరాలను ఆన్లైన్ పోర్టల్ (https://se.census.gov.in) ద్వారా నమోదు చేసుకోవడం జరుగుతుంది. జనగణనలో మీరే.. మీ వివరాలను సులభంగా నమోదు చేసుకోవచ్చు :- 'స్వీయ గణన' (Self-Enumeration) అంటే ప్రభుత్వం అందించిన ఆన్లైన్ ప్లాట్ఫారం ద్వారా మీ కుటుంబ వివరాలను మీరు స్వయంగా నమోదు చేయడం.. - మీరు అందించే ఖచ్చితమైన సమాచారం ద్వారా ప్రభుత్వ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా ప్రణాళిక చేయబడతాయి.- అధికారిక వెబ్సైట్ ఓపెన్ చేయండి (ఫ్లైజూం://ఒవ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ)..- మీ మొబైల్ నెంబర్ తో రిజిస్టర్ అవ్వండి..- ఓటిపి ద్వారా లాగిన్ అవ్వండి- కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయండి- సబ్మిట్ చేసి ప్రక్రియ పూర్తి చేయండి..- మీరు ఇచ్చే ప్రాథమిక వివరాలు అత్యంత గోప్యంగా సురక్షితంగా ఉంటాయి. ఈ డేటాను ఇతరులకు షేర్ చేయడం జరగదు. ఇది కేవలం సెన్సస్ డిపార్ట్మెంట్ వద్ద మాత్రమే ఉంటుంది. సదరు సమాచారం భవిష్యత్తులో మనకు అవసరమయ్యే వసతులు, అవసరాల కోసం ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుంది.- జనగణనలో మీ భాగస్వామ్యం.. దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది.




# రీ-సర్వే మరియు రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 17 : కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ రెవెన్యూ అధి కారులు మరియు సంబంధిత సిబ్బందితో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియ, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మరియు రెవెన్యూ సర్వీసుల పురోగతిపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.పట్టాదారు పాసుపుస్తకాలు (బ్రాదీ) గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు 2027 మార్చి నాటికి రీ-సర్వే పూర్తి చేసి పాసుపుస్తకాలు పంపిణీ చేయాలి. మే నెలలో 17 గ్రామాలు, జూన్ నెలలో 12 గ్రామాల్లో పంపిణీకి షెడ్యూల్ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పాసుపుస్తకాల ముద్రణలో ఎటువంటి తప్పులు ఉండకూడదని, తప్పులు దొర్లితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఫేజ్-2, ఫేజ్-4 మరియు ఫేజ్-5 రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి. పెండింగ్లో ఉన్న మ్యుటేషన్లు మరియు సబ్-డివిజన్లను 2026 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.సెక్షన్ 22ా కింద ఉన్న దరఖాస్తులను ాాా గడువులోపు పరిష్కరించాలి. తిరస్కరించిన కేసుల్లో స్పష్టమైన కారణాలను తెలియజేస్తూ నోటీసులు జారీ చేయాలని తహశీల్దార్లకు సూచించారు.32 పైలట్ గ్రామాలకు సంబంధించి వెబ్ల్యాండ్ 2.0 పోర్టింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐాా విజయసారధి, ాాణ సర్వే విజయశాంతి,వివిధ డివిజన్ల ఆర్డీవోలు, తహశీల్దార్లు మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పోలీసుల అవగాహన సమావేశాలు -- మహిళలు, పిల్లల భద్రతపై దృష్టి



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :
జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఆదేశాల మేరకు ఈ రోజు సాయంత్రం జిల్లా పోలీసు సిబ్బంది ఆయా పోలీసు స్టేషన్ల పరిధుల్లోని గ్రామాలను సందర్శించి సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో మహిళలు మరియు పిల్లల భద్రతకు సంబంధించిన సమస్యలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మహిళల రక్షణ కోసం రూపొందించిన "స్త్రీ రక్ష" యాప్ వినియోగం గురించి వివరించి, అత్యవసర సమయాల్లో దానిని ఎలా ఉపయోగించాలో సూచనలు అందించారు. గ్రామాల్లో జూదం, మట్కా, బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగకుండా హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




# ఎంపిలతో కలసి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లాతో భేటి అయిన మహిళా ప్రజా ప్రతినిధులు

**- 2వ రోజు ఢిల్లీలో పలువురు ఎంపీల ఇళ్లకు వెళ్లిన మహిళా ప్రజా ప్రతినిధులు**

**- ఆత్మీయ పలకరింపులు.. మహిళా బిల్లుపై చర్చలతో సాగిన భేటీలు**









**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :** పార్లమెంట్ లో భారత ఉప రాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, స్పీకర్ ఓంబిర్లా ను రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులు కలిశారు. పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పార్లమెంట్ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో పాటు పలువురు ప్రముఖులతో భేటి అయ్యారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా.. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ నివాసానికి వెళ్లారు. ఏపీకి సంబంధించిన పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి అల్పహార విందులో పాల్గొన్నారు. అలాగే ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో కూడా ఆమె భేటి అయ్యారు. నేతలంతా పలు అంశాల గురించి చర్చించుకున్నారు. ఆ తర్వాత పార్లమెంట్ లో లోకసభ స్పీకర్ ఓం బిర్లాను కూడా మహిళా ప్రజాప్రతినిధుల బృందం కలిశారు . కేంద్ర మంత్రి కింజరాపు రామ మోహన్ నాయుడు, ఎంపీలు దగ్గుపాటి పురందరేశ్వరి, లావు కృష్ణదేవరాయలు, సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాస్ రెడ్డి తదితర ఎంపీలతో స్పీకర్ తో భేటి అయ్యారు. మహిళా బిల్లుతో పాటు పలు అంశాల గురించి చర్చించారు. అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ను కూడా ఈ బృందం కలిశారు. పలువురు నాయకులతో కలిసి ఈ భేటి సాగింది. ఉపరాష్ట్రపతి ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో ముచ్చటించారు. మహిళా బిల్లు అమలైతే.. దేశంలో ఇది ఒక శుభపరిణామంగా నిలిచిపోతుందని.. ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు..




# రాయదుర్గంలో పీఎం సూర్యఘర్ ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

**- రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఉచిత సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు**

**- విద్యుత్ రంగంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి**

**- వచ్చే సీజన్ పూర్తి స్థాయిలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు**

**- మంత్రి గొట్టిపాటి రవి కుమార్**





**రాయదుర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 17 :**

రాయదుర్గం: పీఎం సూర్యఘర్ ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వినియోగదారులకు విద్యుత్ భారం తగ్గి, నిరంతరాయంగా విద్యుత్ అందుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలోని కాలనీలో 'ప్రధాన మంత్రి సూర్యఘర్ – ముఫ్త్ బిజిలీ యోజన' పథకాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం నాడు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రగతి పండుగ' కార్యక్రమంలో పాల్గొని రూ.30 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... పేద వర్గాలకు లబ్ధి చేకూర్చాలన్న సంకల్పంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం సూర్యఘర్ కార్యక్రమాన్ని రూపొందించాయన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 'పీఎం సూర్యఘర్' పథకం ద్వారా రూ.27 కోట్ల వ్యయంతో 2400 ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత సోలార్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఈ పథకం ద్వారా అయ్యే రూ.1.25 లక్షల ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తూ పూర్తి ఉచితంగా అందిస్తున్నాయని పేర్కొన్నారు. అంతేగాకుండా ఈ పథకం ద్వారా ఓసీ వినియోగదారులకు రూ.78,000, బీసీలకు రూ.98,000 రాయితీ అందిస్తున్నామని అన్నారు. విద్యుత్ రంగంలో సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి పేర్కొన్నారు. ముఖ్యంగా పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచేందుకు, రాష్ట్రం వ్యాప్తంగా 6 లక్షల ఉచిత సూర్యఘర్ కనెక్షన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు స్వయం సమృద్ధిగా ఉత్పత్తి చేసి విద్యుత్ వినియోగించుకునేలా ఇది ఒక కీలక ముందడుగు అని స్పష్టం చేశారు. ఈ వేసవి నాటికి ఈ 6 లక్షల సూర్యఘర్ కనెక్షన్లను పూర్తిగా అందుబాటులోకి తీసుకురావడం మా లక్ష్యంగా అధికార యంత్రాంగం పని చేస్తోందని మంత్రి చెప్పారు. అలాగే, లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు రాయదుర్గంలో 3 కొత్త సబ్ స్టేషన్లను మంజూరు చేశామని అన్నారు. ఇవి పూర్తయిన తర్వాత అక్కడి ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుంది. ఆర్డీఎస్ఎస్ పథకం కింద నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, పాత విద్యుత్ స్తంభాల మార్పిడి వంటి పనులు విస్తృతంగా చేపడుతున్నట్లు వివరించారు. దీని ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతుల కోసం, వచ్చే సీజన్ నాటికి వ్యవసాయ విద్యుత్ సర్వీసులను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందేలా కృషి చేస్తున్నాం.మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహానేత అని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ఉండటం రాష్ట్ర ప్రజలందరికీ అత్యంత ముఖ్యమని అన్నారు. సీఎం మరో 15 ఏళ్ల పాటు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిర్వహిస్తున్న హోమాలు, పూజలు, ప్రగతి పండుగ కార్యక్రమాలు నిజంగా ఆదర్శప్రాయమని కొనియాడారు. రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాలు ఎవరూ నిర్వహించలేదని, ఇలాంటి గొప్ప ఆలోచన రావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమాలు ఆ మహానాయకుడిపై ప్రజలకు ఉన్న అపారమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత ఎన్నికల్లో జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందారని గుర్తుచేసి, రాబోయే ఎన్నికల్లో మరింత రెట్టింపు మెజారిటీ సాధించాలని ఆకాంక్షించారు.ఇదే సందర్భంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన సంకల్పమని అన్నారు. ఆయన సహకారంతో గత 22 నెలల్లో రాయదుర్గం అభివృద్ధికి సుమారు రూ.800 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి ఇవ్వనన్ని నిధులు రాయదుర్గానికి కేటాయించినందుకు కృతజ్ఞతగా 10 రోజుల పాటు చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.400 కోట్లు, రాయదుర్గం పట్టణ మంచినీటి అవసరాల కోసం రూ.78 కోట్లు కేటాయించారని వివరించారు. ముఖ్యమంత్రి క్షేమం కోరుతూ జంబుకేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## అపూర్వ స్వాగతం..

నేమకల్లు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తదితరులకు ప్రజలు బ్రహ్మరథం పెట్టారు. గ్రామంలోకి ప్రవేశించగానే భారీ ఎత్తున బాలసంచ కాల్చుతూ, పులాభిషేకంతో స్వాగతం పలికారు. మరోవైపు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులకు ఆలయ పండితులు, నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు తీర్థప్రసాదాలు అందజేశారు.

# హిమోఫిలియా బాధితులతో ప్రేమగా మెలగండి

**- అనంతపురం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి పిలుపు**








**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, ఏప్రిల్ 17** :హిమోఫిలియా బాధితులతో ప్రతి ఒక్కరూ ప్రేమతో మెలిగి, వారిలో ఆత్మస్థైర్యం నింపాలని అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి పిలుపునిచ్చారు. ప్రపంచ హిమోఫిలియా డే పురస్కరించుకొని అనంతపురంలోని పెద్దాస్పత్రిలో శుక్రవారం ఏర్పాటు చేసిన సదస్సులో హిమోఫిలియా గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి డాక్టర్ మల్లీశ్వరితో పాటు ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లీశ్వరి మాట్లాడుతూ.. హిమోఫిలియా వ్యాధితో పాటు రక్తస్రావ లోపాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. మనిషికి గాయమైనప్పుడు రక్తం కారుతుందని, కాసేపటి తరువాత రక్తం గడ్డకట్టడం సహజమన్నారు. అయితే ఫిమోఫిలియా బాధితులకు మాత్రం రక్తం గడ్డకట్టకుండా ధారంగా రక్తం కారడాన్ని గమనించవచ్చున్నారు. దీన్ని ప్రధానంగా రెండు రకాలుగా విభజించవచ్చని ఆమె తెలిపారు. ఫిమోఫిలియా ఎ–రకంలో ఫ్యాక్టర్ 8 లోపం, బీ–రకంలో ఫ్యాక్టర్ 9 లోపం కనబడుతుందని వివరించారు. 90 శాతం మందిలో ఏ–రకమే కనబడుతుందని, మరో 9 శాతం మందిలో ఒక రకం, మిగిలిన ఒక శాతం మందిలో ఫ్యాక్టర్ 11, 5 లోపం వంటి ఇతరత్ర రకాల హిమోఫిలియా కనబడుతుందని వెల్లడైందని పేర్కొన్నారు.

## వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి: ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత

హిమోఫిలియా అనే వ్యాధి 70 శాతం మందికి వంశపారంపర్యంగా వస్తే, మిగిలిన 30 శాతం మందికి జన్యు మార్పిడి కారణంగా వస్తుందని ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత అన్నారు. ఈ వ్యాధితో జన్మిస్తున్న వారి సంఖ్య ఏటేటా పెరుగుతున్నట్లు అనేక సర్వేల నివేదికలు వెల్లడిస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ శాతం మగ పిల్లల్లో మాత్రమే కనిపించే ఈ వ్యాధి ప్రతి 10 వేల మందిలో ఒకరికి కచ్చితంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా విషయానికొస్తే 300 మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు. తల్లుల నుంచి ఈ వ్యాధి సంక్రమిస్తుండడంతో అనేక ప్రాంతాల్లో, కుటుంబాల్లో తల్లులను నిందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. పుట్టబోయే బిడ్డ అందంగా, ఆరోగ్యంగా ఉండాలని కాబోయే ప్రతి తల్లి కోరుకుంటుందని పేర్కొన్నారు. అయితే ఈ వాస్తవాన్ని మరచి తల్లులను నిందించి వారి మనస్సును గాయపరచడం మంచిది కాదని హితవు పలికారు. అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో హీమోఫిలియా బాధితుల కోసం ఒక ప్రత్యేక వార్డు కూడా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. తరచూ రక్తస్రావం వల్ల కాళ్లు, చేతులు వంకరపోయే ప్రమాదం ఉన్నందున ఇటువంటి వారి కోసం ప్రత్యేకంగా రీహాబిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేస్తే చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అనేక మంది తన దృష్టికి తెచ్చారని హేమలత తెలిపారు. ఫిజియోథెరపిస్టులు, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులకు తమిళనాడులోని వేలూరు సీఎంసీ ఆస్పత్రిలో హిమోఫిలియోపై శిక్షణ ఇస్తారని, మన ప్రాంత వైద్యులు, నర్సులు శిక్షణకు వెళ్లొస్తే వెనుకబడిన మన ప్రాంత బాధితులకు మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పలువురు ఫిమోఫిలియో బాధితులు తమ అనుభవాలను వివరించారు. చివరగా మహాలక్ష్మి, తిమ్మరాజు, నాగరాజు, ప్రకాశ్, దుర్గేశ్వరి అనే బాధితులను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ దీన్ కుమార్, ఐఏపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ శంకర్ నారాయణ, సీఎంఓ డాక్టర్ మాధురి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మమత, డాక్టర్ బాబ్జాన్, గ్రేడ్–1, 2 నర్సింగ్ సూపరింటెండెంట్లు నిర్మల, లలితాబాయి, డీఈఐసీ నుంచి రజిత, సుందర్రావు, చంద్రకళ, ఫిమోఫిలియా విభాగపు సోషల్ వర్కర్ హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లాలో పాలిసెట్ - 2026 పరీక్షకు పక్కా ఏర్పాట్లు



**పుట్టపర్తి, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 17 :** కలెక్టర్ ఛాంబర్ లో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న పాలిసెట్–2026 ఎంట్రెన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్‌గా ధర్మవరం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.మొత్తం 3 కోఆర్డినేటింగ్ సెంటర్ల పరిధిలో పరీక్షలు జరుగుతాయి.ధర్మవరం 6 కేంద్రాలు (2,086 మంది విద్యార్థులు) హిందూపురం 6 కేంద్రాలు (1,885 మంది విద్యార్థులు)కదిరి 5 కేంద్రాలు (1,623 మంది విద్యార్థులు ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం (ూాచీవీ), ఆశా వర్కర్ అందుబాటులో ఉండి ప్రథమ చికిత్స అందిస్తారు.విద్యార్థుల సౌకర్యార్థం బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్ల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి కల్పించాలని విద్యుత్, మున్సిపల్ శాఖలను ఆదేశించడం జరిగింది.పోలీసు బందోబస్తుతో పాటు రెవెన్యూ, విద్యా శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్క్వాడ్లు తనిఖీలు చేపడతాయి.పరీక్షా సమయం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుంది. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం 9:30 గంటలకే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ సూచించారుఈ కార్యక్రమం లో ఇ=ూ విజయసారధి,డిఇఒ కిస్టప్ప ,ూూ సక్సేనా , ఆర్డీఓలూ,తహసీల్దారు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ



**కడప ఏప్రిల్ 17 కదిలించే వార్త**

పాఠశాల విద్యాశాఖ కమీషనర్ తమీమ్ అన్సారీయా గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో మొదటి సమావేశన్ని శుక్రవారం విద్యాభవన్ మంగళగిరి విజయవాడ నందు ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో పాల్గొని పలు ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రస్తావిస్తున్న పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.ఎం. గిరిప్రసాద్, రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ వివిధ సోదర సంఘ భాద్యులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, ఏప్రిల్ 17 : – జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని, పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు అందజేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 68వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో వివిధ దశలలో వున్న పరిశ్రమల ఉత్పత్తిని వేగవంతం చేయలని ఏపిఐఐసి జెడ్ఎంని ఆదేశించారు. ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జెడ్ఎంని ఆదేశించారు. జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 2 యూనిట్లకు గాను విద్యుత్ రాయితీలకు ఒక లక్ష 05 వేల 276 రూపాయలు, వడ్డీ రాయితీ కింద 2 యూనిట్లకు గాను ఒక లక్షల 96 వేల 915 రూపాయలు, పెట్టుబడి రాయితీ కింద 13 యూనిట్లకు గాను ఒక కోటి 30 లక్షల 29 వేల 881 రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం ఈనెల 527 దరఖాస్తులు అందగా, సింగల్ డెస్క్ విధానం ద్వారా 508 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. పెండింగ్ లో వున్న కాలుష్య నియంత్రణ మండలిలోని 15 దరఖాస్తులని మరియు ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ లో వున్న దరఖాస్తులను, భూగర్భజల శాఖలో వున్న 3 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. 2025 వ సంవత్సరంలో జరిగిన భాగస్వామ్య సదస్సు మరియు ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదించిన



పరిశ్రమల మీద సమీక్షించారు. అలాగే పునరుద్ధరణీయ ఇందన వనరుల అభివృద్ధి సంస్థ (చీ=జుణజూ్రా) ఆమోదించిన ప్రాజెక్ట్ ల మీద అధికారులతో సమీక్షించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశ్రామికవాడలలో మౌలిక వసతులు కల్పించాలని ఏపిఐఐసి జెడ్ఎంని ఆదేశించారు. పిఎం విశ్వకర్మ పథకము కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే శిక్షణ ఇప్పించాలిని జిల్లా శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు.– పిఎంఈజిపి మరియు పిఎంఎఫ్ఎంఈ పథకాలు ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపికచేయాలని పరిశ్రమల అధికారిని ఆదేశించారు. ఆయా పథకాల కింద విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. జిల్లాలోని సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్ఏఎంపి కార్యక్రమములో భాగంగా నిర్వహించాల్సిన ఉద్యమ్, ఈఎస్డిపి, విడిపి, జెడ్ తదితర కార్యక్రమాలను సమీక్షించారు.– ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, ఏపీఐఏసి జెడ్ఎం నాగకుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, డిటిసి వీర్రాజు, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, కెనరా బ్యాంక్ ఏఎల్డిఎం హేమలత, ఫ్యాప్సీ ప్రతినిధి శేషాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ హమీద్ అన్సారి, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, డిక్కీ ప్రతినిధి సి.వెంకటేశులు, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య (సెట్స్) వారి సామాజిక సేవలు అభినందనీయం...

**- ఇలియాస్ బి.హెచ్**

కడప ఏప్రిల్ 17 కదిలించే వార్త

కడప పట్టణం బెల్లంమండి యానాది కాలానికి చెందిన షేక్ మహబూబ్ బాషా తమ కుటుంబ ఉజ్వల భవిష్యత్తు కొరకు 10 నెలల క్రితం ఇంటి పని నిమిత్తం కువైట్ పోయారు. 20 రోజుల తర్వాత స్పాన్సర్ సౌదీ అరేబియా పిలుచుకొని పోయి ఎడారి ప్రాంతంలో ఒంటెలు మేపడానికి వదిలినాడు 9 నెలలు పని చేసిన తర్వాత అనారోగ్యానికి గురై నేను పని చేయలేను నేను ఇండియా పోతాను అంటే నీవు ఇండియా వెళ్ళ లేవు ఇక్కడే చని పోవలసిందే అని కొట్టాడు అని బాధితుడు తెలిపారు.ఈ విషయాన్నీ కువైట్ లో ఉన్న బద్వేల్ రఫీ ( విజా తీసిన వ్యక్తి ) దృష్టికి తీసుకొని వెళితే అతను సౌదీ అరేబియా లో ఉన్న స్పాన్సర్ మాట్లాడితే 250 దినర్లు ( సుమారు 75 వేల రూపాయలు కడితే ) ఇండియా పంపుతాను అని చెప్పాడు 75 వేల రూపాయలు కట్టిన తర్వాత చెల్లుబాటు కాని శ్రీ లంక ఎయిర్ వేస్ టికెట్ ఇచ్చి 15-03-2026 న సౌదీ అరేబియా లోని దమ్మం విమానాశ్రయం లో స్పాన్సర్ వదిలేసి వెళ్ళినాడు అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధ వాతావరణం సందర్భంగా శ్రీ లంక ఫ్లైయిట్స్ క్యాన్సల్ అయి పోవడం మూలంగా మరియు ఫెక్ టికెట్ ఎలా అనే ఆలోచన ఉన్నప్పుడు ఇలియాస్ అన్న ఇలాహి ద్వారా ప్రవీణ్ కోలేటి, ఎన్. వి. భాను కిషోర్ (వెంకట్) దైవ దూతలు గా నా దగ్గర వచ్చి నాకు ఎటువంటి కష్టం కలగకుండా సురక్షితంగా నన్ను భార్య బిడ్డల దగ్గర పంపినందుకు ప్రవీణ్ కోలేటి కి, ఎన్.



వి. భాను ప్రకాష్ కి, ఇలాహి కి నాకు సహకరించిన అసోసియేషన్ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు అంజాద్ కి ఇలియాస్ కి ధన్యవాదాలు తెలిపారు.

# కమిషన్ల కోసమే ఆ "కమ్మ" రావతి.

**- వైఎస్ఆర్సిపి యువజన నగర అధ్యక్షులు గుంటి నాగేంద్ర,**

**- డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి**

కడప ఏప్రిల్ 17 కదిలించే వార్త

కమిషన్ల కోసమే అమరావతి కానీ రాష్ట్ర ప్రజల మేలు కోసం కాదని వైఎస్ఆర్సిపి డాక్టర్స్ జిల్లా విభాగ అధ్యక్షుడు నాగార్జున రెడ్డి నగర యూత్ విభాగ అధ్యక్షుడు గుంటి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పంట భూములు వాడరాదు రాజధాని కోసం అనువైన నూజివీడు దోనపాడు ప్రాంతాలు అయితే అనుకూలము ధర తక్కువ ఉంటుందని సూచించారు కానీ ఎక్కడ కూడా కమిటీ యొక్క సూచనలను చంద్రబాబు నాయుడు పాటించలేదని ఆంధ్రప్రదేశ్ అప్పుల ప్రదేశ్ గా చేస్తున్నాడని తెలిపారు. ఇచ్చిన ఒక్క హామీను కూడా




నెరవేర్చలేదు. ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలు చేసిన మేలును ఇప్పుడు గుర్తిస్తున్నారు. 2029లో కచ్చితంగా వైఎస్ఆర్ పార్టీ వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి వినోద్ గౌడ్ చల్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23వ తేదీన రిలీజ్ చేసిన వారికి స్కూల్లో చేరేటట్లు చూడాలి

కడప ఏప్రిల్ 17 కదిలించే వార్త

పిఆర్టియు ఏపీ ప్రాతినిధ్యంతో జూన్ 2025లో బదిలీ పొంది రిలీవ్ గాని టీచర్లను ఏప్రిల్ 23 వ తారీఖున రిలీవ్ చేసి వారికి కేటాయించిన స్కూల్లో చేరేటట్లు చూడవలెనని పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎమ్ గిరిప్రసాద్, రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్ పాఠశాల విద్యా డైరెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ఇవ్వగలరు.గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలకు ఓడి సౌకర్యం ప్రస్తుతం 13 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులకు మాత్రమే 21రోజుల ఓడి ఉన్నది. రాష్ట్రంలోని 28 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులకు కూడా 21 రోజుల ఓడి సౌకర్యం కల్పించాలి.9 క్లాస్ వారికి మార్చి 13 నుంచి అమలు చేసిన బ్రిడ్జి కోర్స్ పై స్లిప్ టెస్ట్ కండక్ట్ చేయాలని చెప్పి ఉన్నారు.కాని చాలా మంది ఉపాధ్యాయులు ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ నందు ఉండటం వలన ఆ సిలబస్ పూర్తి కాలేదు, కావునఈ బ్రిడ్జి కోర్స్ పై స్లిప్ టెస్ట్ జూన్ నెల చివరలో నిర్వహించాలి ధన్యవాదాలు తెలిపారు.



# మామూళ్ల మత్తులో రెవెన్యూ మైనింగ్ అధికారులు..

**- అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్షంగా తోలకాలను అడ్డుకుంటాం**

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ హెచ్చరిక**

కడప ఏప్రిల్ 17 కదిలించే వార్త ప్రకృతి సంపద అయిన మట్టి కంకర అక్రమార్కులకు వరంగా మారింది దీనిని అడ్డుకోవాల్సిన అధికారులు సైతం అక్రమార్కులు ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ ఘాటుగా విమర్శించారు. శుక్రవారం బద్వేల్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో గల పార్టీకార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, గోపవరం మండలం శ్రీనివాసపురం, సంగసముద్రం మ ధ్యలో క్వారీకి ఎలాంటి అనుమతులు లేవని లీజు సమయం అయి నప్పటికీ అనుమతి తీసుకోకుండా క్వారి నిర్వహించడమే కాకుండా టన్నుల కొద్దీ కంకరను బయటకున పక్షంలో మేమే ప్రత్యక్షంగా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కె. జకరయ్య, ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, విజయరావు, నారాయణ, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.




# షేక్ ఇలియాస్ భాష కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



కడప ఏప్రిల్ 17 కదిలించే వార్త

బిజెపి మైనార్టీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు షేక్ ఇలియాస్ భాష కుటుంబాన్ని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ భాష, బిజెపి రాష్ట్ర కార్యదర్శి వంగల శశిభూషణ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, నేచర్ వెల్ఫేర్ కౌన్సిలర్ కడప జిల్లా చైర్మన్ బత్తల పవన్ కుమార్ లు పరామర్శించారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరం లో గతవారం బిజెపి మైనార్టీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు షేక్ ఇలియాస్ బాషా మరణం మరణించిన సందర్భముగా బిజెపి నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు లక్షలు నగదు, ఆయన భార్యకు ఉద్యోగం కల్పిస్తూ వారి పిల్లలకు చదివినంత కాలం చదువు చెప్పించే భరోసా ఇచ్చారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

## ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి

**- అంజుమన్ తరఖ్ఖి ఉర్దూ కడప జిల్లా శాఖ వైస్ ప్రెసిడెంట్ అమీర్ బాబు**



కడప ఏప్రిల్ 17 కదిలించే వార్త

రాష్ట్ర అంజుమన్ తరఖ్ఖి ఉర్దూ ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాలను శుక్రవారం మధ్యాహ్నం సంస్థ కార్యాలయం లో ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో అన్ని వసతులున్నాయని, ఉచిత భోజనం, ఉచిత పాఠ్యపుకాలు శిక్షణ పొందిన ఉపాధ్యాయుల తో భోధన జరుగుతుందని ఉర్దూ విద్య అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని టిడిపి రాష్ట్ర నాయకులు అమీర్ బాబు అన్నారు. అంజుమన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హిదాయతుల్లా మాట్లాడుతూ మాతృ భాష లో చదివితే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. రాష్ట్ర లోని అన్ని జిల్లాలకు ఈ కరపత్రాలు పంపిణీ చేయనున్నారని తెలిపారు.అంజమన్ జిల్లా అధ్యక్షులు సత్తార్ ఫైజి ప్రసంగిస్తూ ఉర్దూ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు.ఉత్తమ ఉర్దూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహిస్తూనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, అంజుమన్ కార్యవర్గ సభ్యులు అయ్యుబ్, తయ్యబ్, ఐటా నజీర్, సిరాజ్ బొఖారి ఖదీర్ పర్వేజ్ లు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుకు వైఎస్ఆర్సిపి సంపూర్ణ మద్దతు

**- జిల్లా అధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ**

**- నగర అధ్యక్షురాలు బండి దీప్తి రెడ్డి**




కడప ఏప్రిల్ 17 కదిలించే వార్త

పార్లమెంటులో మహిళలకు రాజకీయంగా 33శాతం బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బిల్లుకు వైఎస్ఆర్సిపి మహిళా విభాగం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జిల్లా మహిళా వైఎస్ఆర్సిపి విభాగ అధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ, నగర అధ్యక్షురాలు బండి దీప్తి రెడ్డి తెలిపారు. శుక్రవారంఈ సందర్భంగా జిల్లా వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రం పార్లమెంటులో మహిళా బిల్లు వైఎస్ఆర్ పార్టీ మహిళా విభాగం తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడిచిన ఎలక్షన్లలో మహిళలకు 54 శాతాన్ని కేటాయించి అన్ని ఎన్నికల్లో మహిళలు ప్రోత్సహించారని మంత్రి పదవులు, నామినేట్ పదవులు,మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ,పెట్టిన ప్రతి పథకానికి మహిళలకే ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియులు అనిత రెడ్డి శివమ్మ, మోక్ష తదితరులు పాల్గొన్నారు.

## కంచి సురేంద్రనాథ్ (సూరి) జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం, చీరలు ,దుప్పట్లు పంపిణీ



కడప ఏప్రిల్. 17 కదిలించే వార్త

కడప నగరం శంకరాపురం చెందిన శ్రీ సూర్య డెవలపర్స్(హెచ్వైడి ) అధినేత కంచి సురేంద్రనాథ్ (సూరి ) జన్మదిన సందర్భంగా శుక్రవారం కడప సబ్ జైల్ సమీపంలోని శ్రీ చౌడమ్మ వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధులకుశ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోచీరలు పంపిణీ, దుప్పట్లు పంపిణీ అల్పాహారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి వృద్ధులకు కేకులు పంపిణీ నిర్వహించి సురేంద్రనాథ్ (సూరి)జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నా సోదర సమానుడు శ్రీ సూర్య డెవలపర్స్ అధినేత కంచి సురేంద్రనాథ్ (సూరి) జన్మదిన వేడుకలను శుక్రవారం శ్రీ చౌడమ్మ వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధుల నడుమున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి యువజన సేవా సంఘం సభ్యులు యం వి కృష్ణారెడ్డి డి సుబ్బరాయుడు, శంకరాపురం వల్లి భాషా (బొమ్మన్) , శంకర్ రెడ్డి ఓబయ్య, చౌడమ్మ వృద్ధాశ్రమం నిర్వాకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710